RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 297 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

శనివారం 11, మార్చి 2023

## హైదరాబాద్‌లో ఫెడెక్స్, బోయింగ్ సంస్థలు





- సంస్థల ఏర్పాటును స్వాగతించిన మంత్రి కెటిఆర్

హైదరాబాద్,మార్చి10(ప్రజామంటలు): అమెరికాకు చెందిన ఫెడెక్స్, బోయింగ్ సంస్థలు తమ కంపెనీలను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నాయి.
ఈ రెండు కంపెనీలు పెట్టుబడులు పెడుతామని ప్రకటించడం పట్ల

మిగతా... 2లో

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## మహిళా నేతృత్వంలో అభివృద్ధి సాధ్యం

- బడ్జెట్ అనంతర వెబినార్‌లో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,మార్చి10(ప్రజామంటలు): భారతదేశం మహిళా అభివృద్ధి నుండి మహిళల నేతృత్వంలోని అభివృద్ధికి చేరే స్థితికి వెళ్లిందని ప్రధాని మోడీ చెప్పారు. మహిళలలంటే గౌరవం పెరిగితేనే దేశం ముందుకు సాగుతుందని మోడీ పిలుపునిచ్చారు. 'మహిళల ఆర్థిక సాధికారత'పై బడ్జెట్ అనంతర వెబ్‌నార్‌లో ప్రసంగిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళలకు సమానమైన గౌరవం, సమానత్వ భావనను పెంచడం ద్వారానే భారతదేశం ముందుకు సాగుతుందన్నారు. గత 9,-10 సంవత్సరాలలో చదువు కుంటున్న బాలికల సంఖ్య మూడు రెట్లు పెరిగిందని చెప్పారు. సైన్స్, టెక్నాలజీ,

మిగతా... 2లో

## చైనా అధ్యక్షుడిగా మళ్లీ జిన్‌పింగ్

- వరుసగా మూడోసారి ఎన్నిక
- ఉపాధ్యక్షుడిగా సన్నిహితుడు హన్ ఝెంగ్



బీజింగ్,మార్చి10(ప్రజామంటలు): చైనా అధ్యక్షుడిగా జిన్‌పింగ్ మూడవసారి బాధ్యతలు స్వీకరించారు. మరో ఐదేళ్లు ఆయనను అధ్యక్షుడిగా నియమిస్తూ శుక్రవారం నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (చైనా పార్లమెంట్) ఆమోదించింది. గత అక్టోబర్‌లో చైనా కమ్యూనిస్ట్ పార్టీ (సిసిపి) కాంగ్రెస్ సమావేశాల్లో జిన్‌పింగ్‌ను మూడోసారి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న సంగతి తెలిసిందే. సిపిసి పార్టీ బాధ్యతలు అప్పగించడంతో మూడోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టేం దుకు మార్గం సుగ

మిగతా... 2లో

## నేడు హైదరాబాద్‌కు అమిత్ షా

- హాకీంపేటలో సిఐఎస్ఎఫ్ కార్యాక్రమానికి హాజరు



హైదరాబాద్,మార్చి10(ప్రజామంటలు): కేంద్ర హోంమంత్రి అమిత్ షా మార్చి 12న హైదరాబాద్ రావలసి ఉండగా, ఒక్క రోజు ముందుగానే అంటే మార్చి 11న శనివారం ఆయన హైదరాబాద్ రాబోతున్నారు. ఆయన హకీం పేట్‌లోని సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) కార్యక్రమానికి హాజరవుతున్నారని సమాచారం. దాంతో పాటు ఆయన తెలంగాణలోని ప్రముఖ బిజెపి నాయకులతో చర్చలు జరుపనున్నారు. రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితి, పార్టీ కార్యక్రమాల సమీక్ష ఆయన జరుప నున్నారని తెలిసింది.

మిగతా... 2లో

# అసెంబ్లీ ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే..!

- డిసెంబర్‌లోనే జరుగుతాయి
- నేతలంతా నియోజకవర్గాల్లోనే ఉండాలి
- అవసరమైతే పాదయాత్రలు చేసుకోవాలి
- నివేదికలన్నీ బిఆర్ఎస్‌కు అనకూలంగా ఉన్నాయి
- పార్టీ విస్తృత సమావేశంలో స్పష్టం చేసిన కెసిఆర్




హైదరాబాద్, మార్చి 10 (ప్రజామంటలు): షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయని బిఆర్ఎస్ అధినేత, సిఎం కెసిఆర్ మరోమారు స్పష్టం చేశారు. నేతలంతా నియోజక వర్గాల్లో తమ కార్యాక్రమాలతో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టతనిచ్చారు. రాష్ట్రంలో షెడ్యూల్ ప్రకారమే అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. సర్వేలన్నీ మనకే అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. తెలంగాణ భవన్ లో జరుగుతున్న బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో పలు అంశాలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎన్నికలు డిసెంబర్‌లో ఉంటాయని, ఆలోపు ఎన్నికలకు ప్లాన్ చేసుకోవాలని కేసీఆర్ సూచించారు. నాయకులంతా నియోజక వర్గాల్లోనే ఉండి ప్రజల్లోకి వెళ్లాలని ఆదేశించారు. నియోజకవర్గాల్లో వీలైతే పాదయాత్రలు చేయాలని చెప్పారు. వీలైనన్ని ఎక్కువగా కార్యకర్తల సమావేశాలు నిర్వహించి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.తెలంగాణలో ముందస్తు ఎన్నికలు వస్తాయని.. అతి త్వరలోనే జరగబోతున్నాయంటూ ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు పెద్ద ఎత్తున హడావుడి చేస్తున్న విషయం తెలిసిందే. అంతేకాదు.. సీఎం కేసీఆర్ కూడా ఇదే ఆలోచనలో ఉన్నారని త్వరలోనే తెలంగాణ అసెంబ్లీని రద్దు చేసి ముందస్తుకు వెళ్తారని కూడా ప్రచారం జరిగింది. దీనిపై బీఆర్ఎస్ నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. అయితే ఈ మొత్తం వ్యవహారంపై స్వయంగా కేసీఆరే

మిగతా... 2లో

## హస్తిన వేదికగా లేచింది... మహిళా లోకం

- మహిళా రిజర్వేషన్లపై పిడికిలి బిగింపు
- జంతర్‌మంతర్ వద్ద దీక్షను ప్రారంభించిన ఏచూరి
- మహిళాబిల్లు చారిత్రక అవసరమన్న కవిత



న్యూఢిల్లీ,మార్చి10(ప్రజామంటలు): మహిళా రిజర్వేషన్ సాధించే వరకూ విశ్రమించేది లేదని భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత వెల్లడించారు. దేశంలోని మహిళలందరిని కలుపుకొని పోరాడుతామన్నారు.
జంతర్‌మంతర్‌లో మొదలైన పోరాటం దేశమంతా వ్యాపించాలని కవిత అన్నారు. మహిళా బిల్లు ఓ చారిత్రక అవసరమని, దానిని సాధించి తీరాలని చెప్పారు. బీజేపీ బిల్లు పెడితే అన్ని పార్టీలు మద్దతిస్తాయన్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్‌లు అమలు చేయాలనే డిమాండ్‌తో ఎమ్మెల్సీ కవిత ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దీక్ష చేపట్టారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్‌లు అమలు చేయాలనే డిమాండ్‌తో కవిత దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు దేశవ్యాప్తంగా 18 పార్టీల ప్రతినిధులు సంఘీభావం ప్రకటించారు. అంతకుముందు వేదిక వద్దకు చేరిన ఎమ్మెల్సీ కవిత పలువురు జాతీయ నేతల విగ్రహాలకు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. దీక్షలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, ఎంపీ కవిత, ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి, రేఖానాయక్‌తోపాటు

మిగతా... 2లో

## కవిత నోటీసులకు తెలంగాణ సమాజానికి సంబంధమేంటి?

**యాత్ర ఫర్ ఛేంజ్ పాదయాత్రలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి**




జగిత్యాల మార్చ్ 10 (ప్రజా మంటలు): గత తొమ్మిదేళ్లుగా అంతటకాగిన వాళ్ళు తమ దోపిడి సంపద "పంపకాల్లో తేడా వచ్చి, కల్వకుంట్లకు కవితకు నోటిసులు ఇస్తే దానికి తెలంగాణ సమాజానికి ఏం సంబంధం. మీ కుటుంబంలోని నలుగురికి మాత్రమే సంబంధం " అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. యాత్ర ఫర్ ఛేంజ్ పాదయాత్రలో భాగంగా శుక్రవారం జగిత్యాల నియోజకవర్గం పరిధిలోని చల్గల్ గ్రామం నుంచి జగిత్యాల వరకు పాదయాత్ర చేపట్టారు. అనంతరం జగిత్యాల కొత్తబస్టాండ్ చౌరస్తాలో నిర్వహించిన జన సభలో ఆయన ప్రసంగించారు.
"గల్లీలో అయ్య లిక్కర్ దందా చేస్తే.. ఢీల్లీలో బిడ్డ లిక్కర్ స్కాం" చేసిందని, మీ కుటుంబం

మిగతా... 2లో

## సచివాలయానికి ముహూర్తం ఖరారు

- ఏప్రిల్ 30 ప్రారంభించాలని కెసిఆర్ నిర్ణయం
- నిర్మాణ పనులను పరిశీలించిన సిఎం కెసిఆర్
- 14న అంబేడ్కర్ స్మృతి వనం. ..
- జూన్ 2న అమరుల స్థూపం ప్రారంభం



హైదరాబాద్,మార్చి10(ప్రజామంటలు): కొత్తగా నిర్మించిన సచివాలయానికి ముహూర్తం ఖరారైంది. ఏప్రిల్ 30న ప్రారంభించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. దాంతో పాటు హుస్సేన్ సాగర్ పక్కనే స్మృతి వనాన్ని జూన్ 2న ప్రారంభించేందుకు సీఎం పచ్చ జెండా ఊపారు. అంతకుముందు కొత్త సచివాలయాన్ని సందర్శించిన ఆయన.. అక్కడ జరుగుతున్న భవణ నిర్మాణ పనులను పరిశీలించడంతో పాటు సెక్రటేరీయట్ ప్రారంభ తేదీపై అధికారులతో చర్చించారు. మరోవైపు సచివాలయం పక్కనే నిర్మిస్తున్న డా. అంబేద్కర్ విగ్రహాన్ని ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి రోజున ఆవిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ తర్వాత సచివాలయమంతా పరిశీలించిన సీఎం కేసీఆర్... త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2 లోపు సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం, అమరుల స్థూపం ప్రారంభించాలని ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నూతన సచివాలయం ప్రారంభోత్సవ తేదీ ఖరారైంది. ఉదయం నూతన

మిగతా... 2లో

## లిక్కర్ స్కామ్‌ను పక్కదారి పట్టించే కుట్ర



- కవిత దీక్షపై మండిపడ్డ బండి సంజయ్
- బిజెపి కార్యాలయంలో మహిళా దీక్ష

హైదరాబాద్,మార్చి10(ప్రజామంటలు): ఎమ్మెల్సీ కవిత ఢిల్లీలో కాదు.. ప్రగతి భవన్ ముందు ధర్నా చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మండిపడ్డారు. లిక్కర్ దందాతో పరువు తీసారని మరోమారు మండిపడ్డారు. హైదరాబాద్ బీజేపీ రాష్ట్ర కార్యా లయంలో మహిళా గోస బీజేపీ భరోసా పేరుతో దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్.. లిక్కర్ కేసు నుండి తప్పించుకునేందుకే కవిత ఢిల్లీలో దీక్ష చేస్తోందని ఆరోపించారు. సీఎం ఇంటి ముందు కవిత ధర్నా

మిగతా... 2లో

## ప్రజానాడి




## వంద రోజుల్లో ధరణి సమస్యలకు చెక్

- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదలు పెడతాం
- సుల్తాన్ పూర్ గ్రామంలో ధరణిపై ప్రజాభిప్రాయంలో రేవంత్
- ధరణి రద్దుతోనే సామాజిక తెలంగాణ ంసాధ్యమన్న భట్టి



పెద్దపల్లి,మార్చి10(ప్రజామంటలు): తెలంగాణలో 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వందరోజుల్లో ధరణి సమస్య పరిష్కరిస్తామని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ధరణి అక్రమాల పుట్టగా మారిందన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తాన్ పూర్ గ్రామంలో ధరణిపై కాంగ్రెస్ పార్టీ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ధరణి బాధితుల సమస్యలు తెలుసుకొని గ్రామస్తులకు హామీ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. 70 సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ రైతుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. అటవీ హక్కుల చట్టం తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ పేదల కోసం కాదని, భూస్వాముల కోసం మాత్రమేనని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 22 లక్షల ఎకరాల భూమిని

మిగతా... 2లో




## జిల్లా నాయకులపై పట్టుకోల్పోతున్న పార్టీ..?

- మహిళా నాయకురాళ్లకు వేదింపులు తప్పవా ?
- "నా కోరిక తీర్చు..నీకు ఏం కావాలన్న నేను చూసుకుంటా.."
- వేధిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొంతమంది ప్రజాప్రతినిధులు
- అధికార పార్టీ దళిత సర్పంచ్ నవ్య ప్రవీణ్

ధర్మసాగర్/వేలేరు మార్చి 10 (ప్రజామంటలు): రాజకీయాల్లో నీతి అంటూ ఏమి ఉండదు అంతా అవినీతే అనుకునే వారే ఎక్కువ. అలాగే రాజకీయాల్లో ఉండే మహిళల పట్ల చాలా మందికి చిన్న చూపు ఉంటుంది. దానికి కారణం నాయకుల తీరు, వారి అహంభావం అని అందరికీ తెలుసు. ఇప్పుడిప్పుడే విద్యావంతులైన మహిళలు కూడా రాజకీయాలలోకి వస్తున్నా, అక్కడదక్క కొంత మంది రాజేకీయ నాయకులు

మిగతా... 2లో

# నేడు హైదరాబాద్‌కు అమిత్ షా

మొదటి పేజీ తరువాయి..

రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలను గురించి కూడా ఆయన చర్చించ నున్నారు. హైదరాబాద్‌లో కార్యక్రమాలను ముగించుకున్న అనంతరం ఆయన మార్చి 12న ఢిల్లీకి పయనమవుతారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి బిజెపి శతవిధాల ప్రయత్నిస్తోంది. బిజెపి ఆశలు ఈ మధ్య పెరిగాయని తెలుస్తోంది. ముఖ్యంగా జిహెచ్ఎంసి ఎన్నికల్లో దాని పనితీరుకు రొమ్ము విరుచుకుంటోంది. గత నెల పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి. నడ్డా ఇంట్లో అమిత్ షా నేతృత్వంలో ఎన్నికలకు పార్టీ సంసిద్ధతను గురించి చర్చించారు. ఆ సమావేశంలో బండి సంజయ్, అరవింద్ ధర్మపురి, డికె. అరుణ, తరుణ్ చుగ్, జి.కిషన్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణలో ఎలాగైనా బలం పుంజుకోవాలని బిజెపి శతవిధాల ప్రయత్నిస్తోంది. తెలంగాణ మీద బిజెపి కన్ను పడింది కనుకే అమిత్ షా తరచూ చక్కర్లు కొడుతున్నారు. ఎన్నికల్లో బిజెపి పర్ఫామెన్స్ మెరుగు పరచుకోడానికి పావులు కదుపుతున్నారు.

# చైనా అధ్యక్షుడిగా మళ్లీ జిన్‌పింగ్

మొదటి పేజీ తరువాయి..

మావో తరవాత మూడోసారి అధ్యక్షుడిగా ఉన్న అధ్యక్షుడిగా జిన్‌పింగ్ చరిత్ర సృష్టించారు. బీజింగ్‌లోని తియాన్‌మెన్ స్క్వేర్‌లో ఓటింగ్ నిర్వహించగా... జిన్‌పింగ్‌కి అనుకూలంగా 2,952ఓట్లు పోలయ్యాయి. ఎన్నికల అనంతరం ఆయన రాజ్యాంగంపై ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. సుసంపన్నమైన, బలమైన, ప్రజాస్వామ్య, నాగరిక, సామరస్యపూర్వకమైన, ఆధునిక సోషలిస్ట్ దేశాన్ని నిర్మిస్తానని జిన్‌పింగ్ ప్రతిజ్ఞ చేశారు. జిన్‌పింగ్ సన్నిహితుడు హన్ ఝెంగ్‌ను దేశ ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. సెంట్రల్ మిలిటరీ కమిషన్ చైర్మెన్‌గా కూడా ఆయన ఎన్నికయ్యారు. బీజింగ్‌లో జరుగుతున్న 14వ నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ పార్టీ సమావేశాల్లో శుక్రవారం ఏకగ్రీవంగా దేశాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. చైనా ఉపాధ్యక్షుడిగా హాన్ జంగ్ ఎన్నికయ్యారు. మూడవ సారి దేశాధ్యక్షుడిగా ఎన్నికైన జీ జిన్‌పింగ్ .. బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ పీపుల్‌లో రాజ్యాంగం మీద ప్రమాణం చేశారు. స్టాండింగ్ కమిటీ చైర్మెన్‌గా ఎన్నికైన జావో లెజితో పాటు ఉపాధ్యక్షుడు హాన్ జంగ్ కూడా రాజ్యాంగం మీద ప్రమాణం చేశారు. 69 ఏళ్ల జీ జిన్‌పింగ్ మరో అయిదేళ్ల పాటు దేశాధ్యక్షుడిగా కొనసాగనున్నారు. గత ఏడాది అక్టోబర్‌లో ఆయన చైనీస్ కమ్యూనిస్టు పార్టీ నేతగా నియమితులైన విషయం తెలిసిందే.

# మహిళా నేతృత్వంలో అభివృద్ధి సాధ్యం

మొదటి పేజీ తరువాయి..

ఇంజనీరింగ్, మ్యాథ్స్‌లలో బాలికల నమోదు నేడు 43 శాతంగా ఉందని, ఇది అమెరికా, యూకే, జర్మనీ వంటి దేశాల కంటే ఎక్కువని మోడీ కొనియాడారు. వైద్యం, క్రీడలు, వ్యాపారం, రాజకీయాలు వంటి రంగాల్లోనూ మహిళల భాగస్వామ్యం పెరగడమే కాకుండా వాళ్లు మంచి ఫలితాలను సాధిస్తున్నారని ప్రధాని మోడీ అన్నారు. మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ స్కీమ్‌లో మహిళలకు 7.5 శాతం వడ్డీ లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కూడా మహిళా సాధికారతలో ఒక ముందడుగు అని మోడీ అన్నారు. మూడు కోట్ల ఇళ్లలో ఎక్కువ భాగం మహిళల పేరు మీదనే ఉన్నాయన్న ఆయన.. మహిళలు తమ కుటుంబాల ఆదాయాన్ని పెంచడమే కాకుండా దేశానికి కొత్త ఆర్థిక మార్గాలను కూడా అన్వేషిస్తు న్నారని తెలిపారు. ముద్రా రుణం పొందుతున్న వారిలో దాదాపు 70 శాతం మంది మహిళలేనని ప్రధాని చెప్పారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న 12 పోస్ట్-బ్జడెట్ వెబ్‌నార్లలో ఇది 11వది. కేంద్ర బ్జడెట్ 2023లో ప్రకటించిన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం కోసం ఆలోచనలు, సూచనలు చేయడం ఈ వెబ్‌నార్‌ల లక్ష్యం.

# హైదరాబాద్‌లో ఫెడెక్స్, బోయింగ్ సంస్థలు

మొదటి పేజీ తరువాయి..

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. హ్యాష్ ట్యాగ్‌ను కేటీఆర్ జత చేశారు. అమెరికాకు చెందిన సరుకు రవాణా సేవల సంస్థ ఫెడెక్స్..దేశంలో తన తొలి అడ్వాన్స్ కెపాబిలిటీ కమ్యూనిటీ(ఏసీసీ) సెంటర్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పబోతున్నది. ఈ ఏడాది రెండో అర్ధభాగంలో అందుబాటులోకి రానున్న ఈ సెంటర్‌తో భారత్‌లో తన విస్తరణ కార్యకలా పాలను మరింత వేగవంతం విస్తరించడానికి దోహదం చేయనున్నదని పేర్కొంది. ముఖ్యంగా వ్యాపార వర్గాలకు మరింత వేగవంతంగా సరుకు రవాణ చేయడానికి అవసరమైన టెక్నాలజీ, ఇన్నోవేషన పరంగా చర్యలకు ఈ సెంటర్ కీలకంకానున్నదని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. వ్యాపార అవసరాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోనే ఈ ఏసీసీ సెంటర్లను నెలకొల్పాలని కంపెనీ నిర్ణయించింది. విమానయాన రంగంలో హైదరాబాద్ శరవేగంగా ముందుకు సాగుతున్నది. ఇప్పటికే విమాన విడిభాగాలు, హెలికాప్టర్ బాడీ తయారీ వంటి వాటికి ప్రసిద్ధిగాంచిన మన నగరంలో.. త్వరలోనే సరికొత్త కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. అమెరికాకు చెందిన ప్రముఖ విమాన తయారీ సంస్థ బోయింగ్.. జీఎమ్మార్ ఏరో టెక్నిక్స్ భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో ప్రయాణికుల విమానాలను సరుకు రవాణా విమానాలుగా మార్చే కార్యకలాపాలను ప్రారంభించనున్నది. ఇందులో భాగంగా 737 బోయింగ్ ప్యాసింజర్ విమానాలను కార్గో విమానాలుగా మార్పిడి చేయనున్నారు. దీనికోసం కన్వర్షన్ లైన్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. ఈ మేరకు రేపోమాపో ఒప్పందం కుదరనుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

# లిక్కర్ స్కామ్‌ను పక్కదారి పట్టించే కుట్ర

మొదటి పేజీ తరువాయి..

చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే మహిళలను అవమానిస్తున్నారని అన్నారు. సీఎం తీరుతో నే రాష్ట్రంలో మహిళలై వరుస ఘటనలు జరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో 33 శాతం మహిళ రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేబినెట్ మీటింగ్ లో మహళలపై ఎందుకుమాట్లాడలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. మహిళా హక్కుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని విమర్శించారు. మద్యం రేట్లు పెంచిందే కవిత కోసమని వ్యాఖ్యానించారు బండి సంజయ్.



40 వేల కోట్ల ఆదాయం లిక్కర్ ద్వారా రాష్ట్రనికి వస్తోందని చెప్పారు. మహిళల అక్రమ రవాణాలో తెలంగాణ నెంబర్ 2 గా ఉందని ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న మహిళల దాడులపై సర్కార్ పట్టించుకోలేదని అన్నారు. మోడీ సర్కార్ లో 8 మంది మహిళలు మంత్రులుగా ఉన్నారని గుర్తు చేశారు. కేసీఆర్ పిల్లలకు పురుగులన్నం పెడుతున్నారని ఆరోపించారు. సమస్యలు పక్కదారి పట్టించే క్రమంలోనే ఢిల్లీ డ్రామాలకు తెరతీసారని అన్నారు. ఈ దీక్షలో డికె అరుణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయానికి ముహూర్తం ఖరారు

మొదటి పేజీ తరువాయి..

సచివాలయానికి వచ్చిన సీఎం... అక్కడి పనులను పరిశీలించారు. అనంతరం సచివాలయం ప్రారంభోత్సవ తేదీలపై నిర్ణయం తీసుకున్నారు. ఏప్రిల్ 30న కొత్త సచివాలయం ప్రారంభోత్సవం జరుగనుంది. అలాగే జూన్ 2న అమరవీరుల చిహ్నం ఆవిష్కరణ





జరుగనుంది. అలాగే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజు అంటే ఏప్రిల్ 14న అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించాలని కేసీఆర్ నిర్ణయించారు. పాత సచివాలయాన్ని కూల్చి వేసి దాదాపు రూ. 617 కోట్లతో కనీవినీ ఎరుగని రీతిలో నూతన సచివాలయ నిర్మాణాన్ని అద్భుతంగా చేపట్టారు. అత్యంత ఖరీదైన ఫర్నీచర్, అత్యాధునిక వసతులతో, ఎంతో విలాసవంతంగా కొత్త సచివాలయ భవన నిర్మాణం జరిగింది. సచివాలయం పనులు దాదాపు పూర్తి అయ్యాయి. అయితే నూతన సచివాలయాన్ని సంక్రాంతికే ప్రారంభించాలని ప్రభుత్వం ముందు భావించింది. అయితే అప్పటికి సచివాలయ పనులు ఇంకా పూర్తి కాలేదు. దాంతో పాటు బీఆర్ఎస్ ఆవిర్భావ సభ ఏర్పాటు, రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడంతో సచివాలయ ప్రారంభోత్సవం మొదటిసారి వాయిదా పడింది. ఆ తరువాత కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఫిబ్రవరి 17న ప్రారంభించాలని నిర్ణయించారు. దీనిపై ప్రతిపక్షాలు తీవ్రఅభ్యంతరం వ్యక్తం చేశారు. ఇంతలోనే ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. దీంతో ఎన్నికల కోడ్ కారణంగా రెండో సారి ప్రారంభోత్సవం వాయిదా పడింది. సిఎం కెసిఆర్ వెంట మంత్రులు,అధికారులు, సిఎస్ శాంతికుమారి ఉన్నారు.

# హస్తిన వేదికగా లేచింది మహిళా లోకం

మొదటి పేజీ తరువాయి..

భారత జాగృతి మహిళా నేతలు కూర్చున్నారు. సీపీఎం నేత సీతారాం ఏచూరీ దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. 27 ఏళ్లుగా మహిళా రిజర్వేషన్ బిల్లు పెండింగ్ లో ఉందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రాజకీయాల్లో మహిళలకు ప్రత్యేక హక్కులు ఉండాలని చెప్పారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు తెచ్చే వరకూ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. బిల్లు ఆమోదం పొందేందుకు పార్లమెంటులో బీజేపీకి ఫుల్ మెజార్టీ ఉందన్నారు. భారత సంస్కృతిలో మహిళకు పెద్దపీట వేశారన్నారు. అమ్మానాన్న అంటారు.. అందులో అమ్మ శబ్దమే ముందు ఉంటుంది. రాజకీయాల్లో నూ మహిళకు సముచిత స్థానం దక్కాలని స్పష్టంచేశారు. దీక్షకు మద్దతు తెలుపుతున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నదని, 1996లో నాటి ప్రధాని దేవేగౌడ హయాంలో బిల్లు పెట్టినా ఇంకా చట్టం కాలేదని చెప్పారు. ప్రస్తుతం పార్లమెంటులో బీజేపీ ప్రభుత్వానికి సంపూర్ణ మెజారిటీ ఉందని చెప్పారు. అందువల్ల బిల్లు పెడితే అన్ని పార్టీలు మద్దతు ఇస్తాయన్నారు. మహిళాబిల్లు ఓ చారిత్రక అవసరమని, సాధించి తీరాలని స్పష్టం చేశారు. ధరణిలో సగం, ఆకాశంలో సగం అనే తెలుగు నానుడి ఉన్నది. అందుకే అవకాశాల్లోనూ సగం కావాలని కోరుతున్నామని చెప్పారు. దీక్షకు మద్దతు తెలుపుతున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సృష్టికి మూలమైన మహిళ తన హక్కుల కోసం ఇంకా పోరాడటం శోచనీయమని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మహిళలు అభివృద్ధిలో, పరిపాలనలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మహిళలను వంటిల్లు దాటకుండా చూడాలనే భావన సరైంది కాదని విమర్శించారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్‌లు అమలు చేయాలనే డిమాండ్ మహిళలందరిదని ధర్నాలో అన్నారు. మహిళా బిల్లుకు మద్దతు ప్రకటించిన బీజేపీకి అవకాశం ఇచ్చి ఎనిమిదేండ్లు దాటిపోయిందని, ఇంకా బిల్లు మాత్రం లోక్‌సభ ముందుకు రాలేదని విమర్శించారు. ఇప్పటికైనా బీజేపీ కళ్లు తెరవాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ చేయాలని డిమాండ్ చేశారు. మ పదవులు కాపాడుకోవడానికే మహిళా రిజర్వేషన్ బిల్లును రాకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. మహిళలను వంటిల్లు దాటకుండా చూడాలనే భావన సరైనది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో అన్ని రకాలుగా రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వం బంజారాలకు స్వర్ణయుగమని చెప్పారు. బంజారాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించారని వెల్లడించారు. పార్లమెంటులో మెజార్టీ ఉన్న మోదీ సర్కార్ మహిళా బిల్లుపెట్టకపోవడం సిగ్గుచేటని మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత విమర్శించారు.

# అసెంబ్లీ ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే..!

మొదటి పేజీ తరువాయి..

స్పందించి సమాధానం ఇచ్చారు. శుక్రవారం నాడు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయి. ముందస్తు ముచ్చటే లేదు. డిసెంబర్‌లోనే ఎన్నికలు జరుగుతాయి.. దాని ప్రకరామే ప్లాన్ చేసుకోండి. నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించుకోవాలి. సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించండి. కచ్చితంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఉంటుంది. ఏప్రిల్-27న వరంగల్‌లో భారీ బహిరంగ సభ ఉంటుంది' అని సమావేశంలో నేతలకు కేసీఆర్ చెప్పేశారు. అంతేకాదు.. ప్రజల్లోకి వెళ్లాలని బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ సూచించారు. నేతలంతా నియోజకవర్గాల్లోనే ఉండి ప్రజా సమస్యలను పరిష్కారించాలని కేసీఆర్ కీలక సూచనలు చేశారు. ఇక నుంచి నేతలంతా ప్రజల్లోనే ఉండాలని.. అవసర మైతే పాదయాత్రలు కూడా చేసుకోవాలని నేతలకు గులాబీ బాస్ సలహా ఇచ్చారు. వాస్తవానికి తెలంగాణ అసెంబ్లీకి ఈ ఏడాది చివరిలో ఎన్నికలు జరగనున్నాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఆరోపణలు వచ్చాక ఈ రాజకీయ వాతావరణం మరింత రంజుగా మారింది. కవిత ఈడీ విచారణ, అరెస్ట్ ఊహాగానాలతో త్వరలోనే అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళ్లొచ్చనే ప్రచారం ఓ రేంజ్‌లో జరిగింది. ముఖ్యంగా.. కేసీఆర్ గురువారం నాడు హఠాత్తుగా క్యాబినెట్ భేటీ నిర్వహించడం, మరుసటి రోజు శుక్రవారమే బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశానికి పిలుపునివ్వడం ఈ ఊహాగానాలకు ప్రధాన కారణమైంది. కవితను అరెస్ట్ చేస్తే సానుభూతి వస్తుందని బీఆర్ఎస్ వర్గాలు అంచనాలు వేస్తున్నాయని, అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళ్తే సానుకూల ప్రభావం ఉంటుందని, అందుకు తగిన సమయం ఇదేననేది విశ్లేషణలు, ఊహాగానాలు వచ్చాయి.



# కవిత నోటీసులకు తెలంగాణ సమాజానికి సంబంధమేంటి?

(మొదటి పేజీ తరువాయి)

అక్రమాలకు పాల్పడ్డారని కేంద్ర ప్రభుత్వ సంస్థ చెబుతోందిని, తెలంగాణ సమాజం కేసీఆర్‌ను నమ్మి ఓటేస్తే.... గంపగుత్తగా వెళ్లి మోదీకి మద్దతు తెలిపిన కెసిఆర్, ఆనాడు మోదీ సీబీఐ, ఈడీ తో ప్రభుత్వాలను పడగొడుతుండని కాంగ్రెస్ గొంతు చించుకొని చెప్పినా వినలేదు. సోనియాను అవమానించడానికి ఈడీ ఆఫీసుకు పిలిచినపుడు కేసీఆర్ మాట్లాడలేదు. ఆనాడు మోదీతో జోడీ కట్టిన మీకు ఇవాళ మేము ఎందుకు మద్దతు ఇస్తాం. మీ నలుగురు కుటుంబ సభ్యుల దోపిడీ చేసి దొరికితే .. మా తెలంగాణ ప్రజలకు ఏం సంబంధం? అధికారం ఉందని ఆనాడు విమలక్క, మందకఅష్ణ మాదిగ, తీన్మార్ మల్లన్న, రవి ప్రకాష్ లను అరెస్టులు చేశావు కదా.. 2018 లో నా ఇంటి తలుపులు బద్దలు కొట్టి నన్ను జైల్లో పెట్టి ఎన్నికల్లో నన్ను ఓడించావు కదా..కోదండరాం ను ఇంటి తలుపులు బద్దలు కొట్టి ఈడ్చుకెళ్లారు కదా..కేసీఆర్.. నువు ఏది ఇస్తే అదే నీకు తిరిగి వస్తుంది. కేసీఆర్, బీజేపీ వేరు వేరు కాదు..బీఆరెస్, బీజేపీ అవిభక్త కవలలు అని రేవంత్ రెడ్డి ఆరోపించారు.

### జగిత్యాల అంటే జీవన రెడ్డి - డిల్లి ఎరగని ప్రజా నాయకుడు

42ఏళ్లుగా ప్రజల కోసం జీవితం అంకితం చేస్తున్న ఏకైక నాయకుడు జీవన్ రెడ్డి, అలాంటి నాయకుడిని జగిత్యాల గడ్డపై 50వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించాలి. జీవన్ అన్నకు ఢిల్లీ అయినా.. గల్లీ అయినా జగిత్యాలనే. జగిత్యాల మట్టితో జీవన్ రెడ్డి ప్రజల మధ్య ఉంటూ.. ప్రజల కోసం పోరాడుతున్న పోరాట యోధుడు జీవన్ రెడ్డి అని కొనియాడారు. జీవన్ రెడ్డి జీవితం తెరిచిన పుస్తకం రాజకీయాల్లోకి వచ్చే వారు జీవన్ రెడ్డి నీ ఆదర్శంగా తీసుకోవాలని రేవంతరేడీ కోరారు.

బీఆరెస్ నేతలు గ్రామాల్లో రైతుల భూములను గుంజుకుని వారి జీవితాలతో చెలగాటం ఆడుతారా? ఇక్కడి ఎమ్మెల్యేకు బుద్ది ఉందా? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇక్కడి రిక్రియేషన్ జోన్ లను రద్దు చేస్తాం. తొమ్మిదేళ్లలో కేసీఆర్ కు 23లక్షల కోట్లు వస్తే... నియోజకవర్గానికి 23 వేల కోట్లు రావాల్సి ఉంది. 23లక్షల కోట్లు బొక్కింది కేసీఆర్ కుటుంబమేనా? నిజామాబాద్ పార్లమెంట్ లో మధుయాష్కీ ని గెలిపిస్తే తెలంగాణ తీసుకొచ్చారు. కవితను గెలిపిస్తే 100 రోజుల్లో షుగర్ ఫ్యాక్టరీ తెస్తా అని హామీ ఇచ్చి గాలికొదిలేశారు. అందుకే ఆమెకు ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెప్పారు. పసుపు బోర్డు తెస్తా అని చెప్పిన అరవింద్... ఐదేళ్లయినా పసుపు బోర్డు తేలేదు.

2024, జనవరి 1న కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. ఇల్లు కట్టుకునే ప్రతీ పేదవాడికి రూ. 5లక్షలు సాయం అందిస్తుంది. రైతులు బ్యాంకు లకు రుణాలు చెల్లించకండి.. కాంగ్రెస్ వస్తుంది.. రూ. 2లక్షల రుణమాఫీ చేస్తుంది. 2లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తాం. పేదవారికి రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చి ఆడబిడ్డలను ఆదుకుంటాం. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ ప్రాంతంలో చెరుకు రైతులను ఆదుకుంటాం. అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో చెరుకు ఫ్యాక్టరీని తెరిపిస్తాం. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆడలూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో మాజీ మంత్రి మంథని శాసన సాభయుడు శ్రీధర బ్బాబు, మాజీ ఏంపి పొన్నం ప్రభాకర్, మల్లు రవి, ఆది శ్రీనివాస్, పిసిసి సభ్యులు గిరినాగభూషణం, మహిళా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి, కౌన్సిలర్ కాలలేపు దుర్గయ్య తదితరులు పాల్గన్నారు.

# రైతులకు 2 లక్షల ఋణమాఫీ - ముత్యంపేట ఫ్యాక్టరీని తెరిపిస్తాం: రేవంత్

**జగిత్యాల మార్చ్ 10 9 (ప్రజా మంటలు):** ఐదేళ్లపాటు ఎంపీగా ఉన్న కవిత గాని, నాలుగేళ్ళు కావస్తున్న ఇప్పటి ఏంపి కానీ ముత్యంపేట చక్కర ఫ్యాక్టరీని తెరిపించలేక పోయారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత, వీలైనత తొందరలో ఫ్యాక్టరీని తెరిపించి, రైతులకు న్యాయం చేస్తామని రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే ఆరోగ్య శ్రీ కింద ఏఐదు లక్షల అవరకు ఉచిత వైద్యం కల్పిస్తామని, ఇలులేని నిరుపేదలకు ఇల్లు కట్టుకోవడానికి ఐదు లక్షల సహాయం అందజేస్తామని తఐపారు.

రైతులకు ఋణమాఫీ చేస్తామన్న లక్ష రూపాయలను అందివ్వడంలో కెసిఆర్ ప్రభుత్వం విఫలం అయ్యిందని, రైతులెవవరు బ్యాంక్ రుణాలు కట్టవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రతి రైతుకు 2 లక్షల మేర ఋణామాఫీ చేస్తామని చెప్పారు. దళితులకు కేటాయించిన నిధులకను సక్రమంగా ఖరుచు చేయలేని ప్రభుత్వం దళిత బందు పేర కొంత మేర నిధులు ఖరహుచేస్తుంది.

దళితుల నిధులను దళితులకే కార్చుచేయాలనే జీనగినతం లేని మంత్రి కొప్పుల అని ఎద్దేవా చేశారు.

# వంద రోజుల్లో ధరణి సమస్యలకు చెక్

మొదటిపేజీ తరువాయి..

నిరుపేదలకు పంపిణీ చేసిందన్నారు రేవంత్ రెడ్డి. ధనవంతుల కోసమే కేసీఆర్ ధరణి పోర్టల్ తీసుకొచ్చా రని ఫైర్ అయ్యారు. ధరణి ద్వారా 9 లక్షల మంది ఇబ్బందులు పడుతున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని 12 వేల గ్రామాల్లో ధరణి అదాలత్ నిర్వహించి బాధితుల నుండి దరఖాస్తు స్వీకరించి వారికి కాంగ్రెస్ గ్యారంటీ కార్డులు పంపిణీ చేస్తామన్నారు. ధరణి పోర్టల్ ను ఫిలిపిన్స్ కు చెందిన ఒక ప్రైవేట్ కంపెనీకి కట్టబెట్టి వేల కోట్ల రూపాయలు కాజేస్తున్నారన్నారు. ధరణి పోర్టల్ ను తొలగిస్తేనే సామాజిక తెలంగాణ ఏర్పడుతుందని సీఎల్పీ



నేత భట్టి విక్రమార్క అభిప్రాయం వ్యక్తం చేశారు. రణి అదాలత్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క... ధరణి పోర్టల్ తో ఎదురవుతోన్న సమస్యలపై ఇప్పటికే టీపీసీసీ ఆధ్వర్యంలో సర్వే ప్రారంభమైందన్నారు. ఉత్పత్తి రంగం కొద్దిమంది చేతుల్లో ఉంటే.. మిగతా ప్రజలు వారిపై ఆధారపడాల్సి ఉంటుందని భట్టి చెప్పారు. గతంలో భూమి ఒక్కటే ఉత్పత్తి రంగంగా ఉండేదని... కాంగ్రెస్ పేద ప్రజలకు భూమిని పంచిన చరిత్ర కూడా కాంగ్రెస్ దేనని గొప్పగా చెప్పారు. తెలంగాణలో ఏ పోరాటం చూసినా... భూమికోసం జరిగినవేనని భట్టి విక్రమార్క అన్నారు. స్వతంత్ర భారతదేశంలో పోరాటాల లక్ష్యాలకు భిన్నంగా రాష్ట్రంలో చట్టాలు తీసుకొచ్చారని చెప్పారు. పేదలకు పంచిన భూములను ధరణి చట్టంలోకి రాకుండా పక్కనబెట్టారని ఆరోపించారు. వారికి పాస్ బుక్ లు, పట్టాలు ఇవ్వడంలేదన్న ఆయన.. కాస్తు కాలమ్ ను తొలగించి భూమిని భూస్వాములకు అప్పగించారని ఆరోపణలు చేశారు. ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై అసెంబ్లీలో కేసీఆర్ ను నిలదీశామన్న భట్టి.. ఫ్యూడల్ వ్యవస్థను, భూస్వామ్య విధానాన్ని బీఆర్ఎస్ మళ్లీ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే... కాస్తు కాలమ్ తో పాటు ఇతర కాలమ్స్ ను మళ్లీ చేరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమానికి భట్టి విక్రమార్కతో పాటు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్, మాజీ ఐఏఎస్ అధికారి కొప్పుల రాజు, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, పొన్నం ప్రభాకర్, మల్లు రవి ఇతర నేతలు పాల్గొన్నారు.

# జిల్లా నాయకులపై పట్టుకోల్పోతున్న పార్టీ..?

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్న తప్పుడు పనుల వల్ల మొత్తం రాజకీయాలకే మచ్చ వస్తుంది. మహిళలను రాజకీయంగా ఎదగడానికి వారి శక్తి సామర్థ్యాలను కాకుండా, వారిని మరో రకంగా వాడుకొని అందలం ఎక్కించే వారు ఎంతో మంది రాజకీయాల్లో ఉన్నా, ఈనాటి మహిళలు తమ శక్తి సామర్థ్యాల మీద నమ్మకంతో రాజకీయాల్లోకి వస్తున్నారు. ఐనా కొంతమంది రాజకీయ నాయకులు ఇంకా మహిళలను ఆటబొమ్మల్లానే చూయిస్తున్నారు. దానికి ఈ సంఘటనే ఒక ఉదాహరణ.

ధర్మసాగర్ మండలంలోని ఒక మహిళా నాయకురాలి ఆవేదనను బియారేశ్ నాయకత్వం పట్టించుకోవాలని ఆమె కోరుకొంటుంది. ఆమె బాధలు ఆమె మాటల్లోనే. "నా కోరిక తీర్చు నీకు ఏం కావాలన్నా నేను చూసుకుంటానని" స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ధర్మసాగర్ మండలంలోని జానకిపురం సర్పంచ్ పై ఆ నియోజకవర్గ ముఖ్య నాయకులు బిఆర్ఎస్ నేత తనపై ఒత్తిడి చేస్తున్నాడని దళిత మహిళ సర్పంచ్ కుర్సపెల్లి నవ్య ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ నవ్య మాట్లాడుతూ ధర్మసాగర్ మండలానికి చెందిన కొంతమంది ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు ఓ బిఆరెస్ నాయకుడి కోరిక తీర్చాలని నీ భర్తకు చెప్పకుండా బయటికి వచ్చేయ్ నీకు బంగారం, మీ పిల్లలకు స్కూల్ ఫీజులు, నీకు డబ్బు, ఏది కావాలంటే అది మా నాయకుడు ఇస్తాడని వెంటపడుతున్నారని ఆరోపించింది. షాపింగ్ కి వెళ్లి వస్తా అని చెప్పిరా నిన్ను అన్ని విధాలుగా నీకు మా నాయకుడు అండగా ఉంటాడు. లేకపోతే నిన్ను రాజకీయాల్లో ముందుకు రాకుండా అడ్డుకట్ట వేస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నారని కన్నీరు పెట్టుకుంది. వారి మాట వినకపోవడంతో అప్పటి నుండి అడుగడుగునా అవమానాలే అని, అలాగె గ్రామాభివృద్ధి నిధుల కేటాయింపులో వివక్ష చూపిస్తున్నారని, ప్రభుత్వ పార్టీ కార్యక్రమాలకు పిలువకుండా చిన్నచూపు చూపిస్తున్నారు అని నవ్య ఆవేదన వ్యక్తం చేశారు. తాము భూములు, బంగారం, ఆస్తులు అమ్ముకొని గ్రామాన్ని అభివృద్ధి చేశామని, ఇప్పుడు వారి మాట కాదనడంతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని కన్నీరు పెట్టుకుంది. దళిత సర్పంచ్ ని అయినందుకే నన్ను, నా భర్తను ఇంతలా ఇబ్బందులకు గురి చేస్తూ, మానసికంగా హింసిస్తున్నారని అన్నారు. మీకు అక్కచెల్లెలు లేరా అంటూ చిన్నపిల్లలని చూసి కూడా సోల్లుకార్చే వెధవ నాయకుడువి నువ్వు అని నీ బాగోతం మన ప్రజలందరికీ తెలుసు అని, నిన్ను మరోసారి గెలుపించొద్దు అని నియోజకవర్గ ప్రజలందరినీ వేడుకుంటున్నాని అన్నారు.

తాము రాజకీయాల్లోకి వచ్చింది గ్రామానికి మంచి చేద్దామనే, కానీ మీలాంటి చెత్త నాయకుల కోరికలు తీర్చడానికి కాదు అని హెచ్చరించారు. ధర్మసాగర్, వేలేరు మండలంలోఎమ్మెల్యే అనుచరులు అగ్రవర్ణాల నాయకులదే పెత్తనం అని అందుకే దళిత నాయకుల మీద కక్ష కట్టి వేధిస్తున్నారని అన్నారు. గత నెలలో మంత్రి కేటీఆర్ వేలేరులో పర్యటించినప్పుడు ఓ మహిళ ప్రజాప్రతినిధి తనను తీవ్రంగా అవమానిచ్చారంటూ కన్నీరు పెట్టుకుంది. గౌరవనియులైన కేసీఆర్,కేటీఆర్ లు ఈ రాక్షసుల నుండి మాకు విముక్తి జరిగేలా న్యాయం చేయాలని చేతులు జోడించి మిమ్ముల్ని వేడుకుంటున్నామని, త్వరలోనే మిమ్మల్ని కలిసి వీళ్ళ బాగోతం అంత బయట పెడతానని మీరు మాకు న్యాయం చేస్తారని ఆశ మాకు ఉంది అని వేడుకున్నారు. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు జరగడం ఇదే మొదటి సారి కాదు. గతంలో కూడా ఎంతో మండి మహిళలు తమ నేతలపై ఆరోపణలు చేశారు.

ఐనా బాడితులకు న్యాయం జరిగినట్లు లేదు. అందుకే ఇల్లాంటి సంఘటనలు మళ్ళీ మళ్ళీ జరుగుతున్నాయి.అధినాయకత్వం కింది వారికి పూర్తి అధికారం ఇచ్చి, ఓట్లు సాధించడమే లక్ష్యంగా పనిచేయడమే దీనంతటికి కారణమని భావిస్తున్నారు. ఎమ్మెల్యే స్థాయి నుండి కింది స్థాయి వరకు పార్టీ పట్టు జారిపోతుందని, ఎన్నికల్లో గెలవడం, వేరే పార్టీలోకి వెళ్ళకుండా ఉండడమే ప్రధానంగా రాజకీయాలు భ్రష్టుపట్టిపోయాయని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి వారికి పార్టీ ఎలాంటి న్యాయం చేస్తుందో చూడాలి.

## అబాకస్‌లో ప్రతిభ చూపుతున్న
# రైసింగ్ స్కూల్ విద్యార్థులు

**కోరుట్ల మార్చి10 (ప్రజామంటలు):** పట్టణములోని రైసింగ్ స్కూల్ విద్యార్థులు విశ్వం ఎడ్యుకేట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అబకస్ జూనియర్ సీనియర్ లెవెల్స్ లో



ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయికి రైసింగ్ స్కూల్ నుండి పది మంది విద్యా ర్థులు ఎంపిక అయ్యారు ఇ విద్యార్థులు కేవలం మూడు నిమిషాలలోనే 50గణిత సమస్యలను పరిష్కరించారు. ఇ విద్యార్థులు కరీంనగర్ లో రాష్ట్ర ట్రస్మా అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు చేతులమీదిగా మెమెంటో, సర్టిఫికెట్ అందుకున్నారు, ఇ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ కూడేలా రాజేంద్రప్రసాద్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులను అభినందించారు, ఇ పది మంది విద్యార్థుల్లో మారు శ్రీహర్ష అనే విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యిందని పాఠశాల ప్రిన్సిపాల్ లిఖిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కిసాన్ మోర్చా రైతు దీక్ష

**ధర్మపురి మార్చి 10 (ప్రజామంటలు):** బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ధర్మపురి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు రైతు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ "రైతు దీక్ష" చేపట్టారు. ఈ సందర్భంగా బిజేపి నాయకులు మాట్లాడుతూ.... రైతులకు సంబంధించిన అన్ని రకాల



సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజేపి కిసాన్ మోర్చా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బండారి లక్ష్మన్, టౌన్ అధ్యక్షులు అప్పం శ్రీనివాస్, ఎంపీటీసీ తిరుపతి, మండల ఉపాధ్యక్షులు రమణ రెడ్డి, కార్యదర్శి సోగాల కిషన్, బెజ్జరాపు లవన్, సంగెపు గంగారాం, పిల్లి శ్రీనివాస్, ఓరగంటి చందు, మద్రిపెల్లి సత్యం, దొనకొండ నరేష్, వెలుగు గంగాధర్, రాందేని బాపు, నలుమాసు వైకుంఠం, కాంద్రపు రమేష్, కస్తూరి రాజన్న, గడ్డం శంకర్, బండారి గణేష్, బండారి సత్యం, వీరేశం, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే 126 వ వర్ధంతి

**జనగామ మార్చి 10 (ప్రజామంటలు):** సావిత్రిబాయి పూలే 126 వ వర్ధంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ మండలం చౌడారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నివాళులు అర్పించారు. మరియు



దాత మబ్బు పరశురాం (కళ్లెం గ్రామం దళిత రత్న అవార్డు గ్రహీత) పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాణి, సావిత్రి భాయి పూలే ఫౌండేషన్ అధ్యక్షుడు యాసారపు కరుణాకర్, చౌడారం బర్డ్ ట్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ముక్క విష్ణు, 6వ వార్డు మెంబర్ యాసారపు కృష్ణంరాజు, ఉపాధ్యాయినీలు, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.



జనగామ పట్టణం వీవర్స్ కాలనీ ఎంపీపీ ఎస్ లో స్వయంపరిపాలన దినోత్సవం నిర్వహించారు. హెడ్మాస్టర్ తాండ్ర నాగరాజు అధ్యక్షతన ముఖ్య అతిథులు జిల్లా విద్యాధికారులు బోనగిరి నరసింహారావు, రమేష్, వార్డ్ కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి నాగరాజు, సిఆర్‌పి హరిత, పాఠశాల ఎస్ఎంసి చైర్ పర్సన్ శశికళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో రైతు దీక్ష

**నర్మెట్ట మార్చి10 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నర్మెట్ట మండల ఎమ్మార్వో ఆఫీస్ ముందు రైతు దీక్ష చేపట్టి నారు. అనంతరం ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేసినారు. ఈ కార్యక్రమానికి భాగ్యనగర్ ఇంచార్జ్ మాజీ జిల్లా అధ్యక్షులు కేవీఎల్ఎన్ రెడ్డి హాజరయ్యారు అనంతరం మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు అయినా రైతులకు న్యాయం జరగలేదు. ఎలక్షన్ ముందు ప్రజలకు రైతులకు మాయమాటలు చెప్పి ప్రభుత్వం చేపట్టిన తర్వాత రైతులపై కక్ష కట్టినట్లుగా ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. దళారులకు, ఏజెంట్లకు తొత్తులుగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. 9 సంవత్సరాల క్రితం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని ఇప్పటివరకు మాట నిలుపుకోకపోవడం సిగ్గుచేటు. రైతుబంధు ఇస్తూన వచ్చిన డబ్బులు క్రాప్ లోను వడ్డీలకు కు కూడా సరిపోవడం లేదు అని అన్నారు. రైతులకు ఫ్రీగా ఎరువులు ఇస్తామని చెప్పిన కేసీఆర్ వెంటనే హామీని ఆమలు చేయాలని పండించిన ప్రతి ఒక్క పంటకు క్వింటలకు 500 బోనస్ ప్రకటించాలని, పాడి రైతులకు బర్లు, ఆవులు సబ్సిడీగా ఇస్తామని వేరే రాష్ట్రంలో దళారులతో కుమ్మకై పాడి రైతులకు నిలువెల్లా ముంచినారు పాడి రైతులకు తక్షణమే లీటర్లకు వంద రూపాయల చొప్పున రేటు డిక్లేర్ చేయాలని అన్నారు. రైతులకు 24 గంటల కరెంటు ఇస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం గ్రామాలలో 10 గంటలు కూడా సరిగా కరెంటు ఇవ్వడం లేదని మరియు గ్రామాలలో పేదలపై రైతుల పైన అదనంగా సంవత్సరానికి ?2000 కరెంట్ బిల్లులు వసూలు చేస్తున్నారు అని అన్నారు. తాతల, ముత్తాతల నుండి వారి భూముల్లో వారు పంటలు పండించుకుంటూ వంశపారపర్యంగా అనుభవిస్తున్న వారిని ధరణి పేరుతో మోసం చేసి రైతులకు పట్టాలు కూడా కాకుండా చేసినారని వెంటనే ధరణి పోర్టల్ ను రద్దుచేసి రైతులకు అనుగుణంగా పట్టాలు ఇచ్చే విధంగా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. అతివృష్టి వల్ల అనావృష్టి వల్ల రైతులు పంట నష్టపోతే కనీసం ఈ రాష్ట్ర ప్రభుత్వం నష్ట నష్టపరిహారం కూడా కూడా అందించడం లేదని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేసి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. సంవత్సరానికి రెండు పంటలకు నీరు అందిస్తామని చెప్పి వరి వేస్తే నీరు అందడం లేక పంటలు ఎండి పోతున్నాయి. నర్మెట్ట మండలంలోని రిజర్వా యర్లను నింపి ప్రతి గ్రామానికి కాలువల ద్వారా నీటిని వెంటనే అందించి రైతులను ఆదుకోవాలని హెచ్చరించారు.

**డిమాండ్స్:**
రైతులకు వెంటనే 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వాలి. రైతులకు లక్ష రూపాయల రుణాన్ని వడ్డీతో సహా మాఫీ చేయాలి. రైతులకు సమస్యగా మారిన ధరణి పోర్టల్ ను రద్దు చేయాలి. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలి. నర్మెట్ట మండలంలో రిజర్వాలను నీటితో నింపి ప్రతి గ్రామానికి కాలువల ద్వారా నీటిని అందించి రైతులను వెంటనే ఆదుకోవాలి.





పై డిమాండ్లను వెంటనే అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతుకు మద్దతుగా ఉద్య మాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బిజెపి నర్మెట్ట మండల అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్, కిసాన్ మోర్చా జిల్లా ఇన్చార్జ్ రంగారెడ్డి, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి భైరవుని ఆం జనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు శాతెలి రాజు, మండల ఉపాధ్యక్షులు చిర్రా తిరుపతిరెడ్డి, లింగాల మహేష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు కోర్ర సాయినాథ్, భూత్ అధ్యక్షుడు అం కోజ్ ఆంజనేయులు, చెవుల రాజు, సోషల్ మీడియా మండల కన్వీనర్ మోహన్ బాషా, సీనియర్ నాయకులు శంకరయ్య, యాదగిరి, సిద్ధులు, కొమురవెల్లి, సుధాకర్, రవి, సాంబయ్య, లక్ష్మయ్య, కిషోర్, సురేష్, సతీష్, సాదం గట్టయ్య, మేకల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిట్‌లో వారం రోజుల సినర్జిక్ ట్రైనింగ్ ప్రోగ్రాం

**హనుమకొండ మార్చి 10 (ప్రజామంటలు):** నిట్ (వరంగల్) లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా ఉన్న మహిళా రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు మరియు అధ్యాపకుల కోసం 10 వతేదీ నుండి వారం రోజుల పాటు, సినర్జిక్ ట్రైనింగ్ ప్రోగ్రాం యుటిలైజింగ్ ద సైంటిఫిక్ అండ్ టెక్నాలాజికల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ (ఎస్ టియూ టిఐ), సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఫెసిలిటీ, కార్యక్రమం నిట్ వరంగల్ నిర్వహిస్తుందని ఈ కార్యక్రమానికి డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నిధులను సమకూరుస్తుందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఫెసిలిటీలో ఉన్న అధునాతన అత్యాధునిక పరికరాలపై సైద్ధాంతిక మరియు ఆచరణాత్మక శిక్షణను నేర్చుకోవడానికి దేశం నలుమూలల నుంచి 34 మంది పాల్గొన్నారు. రిటైర్డ్ చీఫ్ సైంటిస్ట్ సి ఎస్ ఐ ఆర్– ఎన్ జి ఆర్ ఐ కి చెందిన డా. కీర్తి శ్రీవాస్తవ ప్రారంభ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమెన్ సైంటిస్ట్ ప్రోగ్రామ్ మరియు ఇండో–యుఎస్ ఫెలోషిప్ వంటి భారత ప్రభుత్వం కల్పించే అవకాశాల కోసం వెతకాలని ఆమె సూచించారు. న్యూక్లియర్ పవర్ స్టేషన్లలో సునామీ ప్రమాదాల పరిశోధన పద్ధతులు మరియు కేస్ స్టడీస్పై ఆమె ప్రసంగంతో పాల్గొన్నవారిని మోటి వేట్ చేశారు. ప్రొఫెసర్ సోమశేఖర్ వీటి, డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ, శాస్త్ర



సాంకేతిక రంగాల్లో మహిళలు ఉన్నత స్థానాల్లో రాణిస్తున్నారని గుర్తు చేశారు. ప్రొఫెసర్ వి రాజేశ్వరరావు, ప్రొ. కాశీనాథ్, పిఎస్ఓ డాక్టర్ సాయి, టెక్నికల్ ఆఫీసర్స్ హరీష్ మదుపు, రవికుమార్, సంజీవని తదితరులు పాల్గొన్నారు.

## మూడో విడత ఇందిరమ్మ కాలనీకి
# "చాకలి ఐలమ్మ నగర్‌గా నామకరణం"

**జనగామ మార్చి 10 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని 3వ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు గత ఐదు సంవత్సరాలు గా పోరాటం చేస్తున్న పోరాట కేంద్రానికి తెలంగాణ రైతన్న సాహిత పోరాట యోధురాలు తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ నగర్ గా నామకరణం చేసినట్లు సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల జనరల్ బాడీ సమావేశం సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించారు. మోకు కనక రెడ్డి మాట్లాడుతూ.... జనగామ పట్టణంలో ఇండస్థల కోసం పోరాటం నిర్వహిస్తున్న మూడో విడత ఇందిరమ్మ డబల్ బెడ్ రూమ్ కాలనీకి జనగామ జిల్లా వాసి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకొని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు సాధించుకోవడానికి పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య, బోట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పొత్కనూరి ఉపేందర్, సుంచు విజేందర్ ఇందిరమ్మ ఇండ్ల సాధన కమిటీ అధ్యక్షులు కల్యాణ లింగం రామవత్ మీట్యా నాయక్, బాల్న వెంకట మల్లయ్య,



భాషాపాక విష్ణు, ఎర్ర రజిత, ముషిపట్ల జయ, యం.డి. గౌసియ, పొన్నాల ఉమ, దామెర అబ్రహం లింకన్ ఎనుగుల కమల, మల్లమ్మ, కొన్నే శాంత, రమామల్లేష్, తులసి పద్మ పాల్గొన్నారు.

# బీసీ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి వర్ధంతి

**జగిత్యాల మార్చి 10 (ప్రజామంటలు):** బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జరిగిన క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే 126 వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, జిల్లా అధ్యక్షులు సీపతి రమేష్, బి.సి, జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, మరియు బి.సి నాయకులు తదితరులు



## గ్రామాలలో పచ్చదనం
# - పరిశుభ్రత అందరి బాధ్యత

**జనగామ మార్చి 10 (ప్రజామంటలు):** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ శుక్రవారం ఆకస్మిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని, నర్సరీని, తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని, తనిఖీ చేశారు, క్రమం తప్పకుండా సమయానికి నీరు పోసి మెయింటనెన్స్ చేయాలన్నారు, నర్సరీలో డిమాండ్కు అనుగునంగా మొక్కలను పెంచాలని వచ్చే హరితహారం నాటికి పండ్ల



మొక్కలు, పూల మొక్కలు, అధికంగా సిద్ధం చేయాలని అన్నారు, తెలంగాణ క్రీడా ప్రాంగణం వినియోగంలో తెచ్చి అన్ని రకాల ఆటలు ఆడేందుకు పూర్తి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత పాటించడం ద్వారా గ్రామంలోని ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన టైలరింగ్ శిక్షణ శిబిరాన్ని సందర్శించారు, ఈ ట్రైనింగ్ సెంటర్‌లో అందుతున్న సౌకర్యాలు తదితరాంశాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు, నిర్మాల, గ్రామం, ధారావత్ తండాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట డిఆర్డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ జి. రామ్ రెడ్డి సంబంధిత అధికారులు ఉన్నారు.

# చిన్న మెట్ పల్లిలో కంటి వెలుగు

**కోరుట్ల మార్చి 10 (ప్రజామంటలు):** చిన్న మెట్ పల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ నూతి పల్లి గంగారాజు, ముత్తయ్య లు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ విజయ్ కుమార్, ప్యాక్స్ చైర్మన్ బండి



భూమయ్య, ఉప సర్పంచ్ మారు శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ, ఏఎన్ఎం కవిత, ఆశ వర్కర్లు రాధ, లక్ష్మి, పద్మ, అంగన్వాడీ టీచర్స్ శోభారాణి, లావణ్య, స్వప్న, సిఏలు లతా, లావణ్య, కారో బర్ రవి, నాయకులు పడాల మారుతి పాల్గొన్నారు.


## మహిళా దినోత్సవ
# వేడుకల్లో పాల్గొన్న మంజులరెడ్డి

### మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి

**చిగురుమామిడి మార్చి 10 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలోని ముందడుగు మహిళా ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళ దినోత్సవంకు ముఖ్య అతిధిగా హాజరైనా సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి. ఆమె మాట్లాడుతూ.... నన్ను ఆహ్వానించిన ముందుడగు మహిళా ఫెడరేషన్ సభ్యులు అందరకి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ మహిళందరు రాజకీయంగా, ఆర్థికంగా,సామాజికంగా ఎదగాలి అన్నారు. ముందడుగు ఫెడరేషన్ ద్వారా మహిళందరని సంఘటీటం చేసి వారిని



చైతన్యపరిచి రాజకీయంగా, సామాజికంగా ముందడుగు వెపించాలి అన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, సెకండ్ వార్డు కౌన్సిలర్ బోజు రమాదేవి, ముందడుగు ఫెడరేషన్ అధ్యక్షురాలు శేషమ్మ, భూమిక ఫెడరేషన్ అధ్యక్షురాలు ఆశలత, మేఘన ఉమేన్ ఫెడరేషన్ సుహాసిని, రాష్ట్ర కళాకారుల సంఘ%శీ% అధ్యక్షురాలు సీత మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క చేపట్టిన మహిళా రిజర్వేషన్ (50%) బిల్లు పైన చేపట్టిన దీక్షలో పాల్గొన జగిత్యాల జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు దావ సురేష్

# మహిళా బిల్లుపై బిజెపి కుత్సిత రాజకీయం!

బిజెపి అధికారంలోకి వచ్చి 9 ఏళ్లు కావస్తోంది. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ సమయంలో బిజెపి మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకుని వస్తుందా..లేదా అన్న సమాధానం సూటిగా చెప్పాలి. తన చిత్తశుద్ధిని చాటుకుంటుందా లేదా అన్నది తేల్చాలి. ఊకదంపుడు ఉపన్యాసాలు కట్టిపెట్టి తమ నిజాయితీని నిరూపించాలి. బేటే బచావో..బేటీ పడావో నినాదంగా ఇది కాకూడదు. అలాగే బిజెపి మహిళా నేతలు మంత్రులుగా ఉన్న వారు ఈ మేరకు ప్రధాని మోడీ మీద ఒత్తిడి తెస్తారా లేదా అన్నది కూడా చెప్పాలి. కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, స్మృతి ఇరానీ తదితరులు దీనిపై స్పందించాలి. ఆనాటి స్పీకర్ సుమిత్రా మహాజన్ కూడా మహిళా బిల్లు గురించి ప్రస్తావించారు. పూర్తి మద్దతు ఇస్తామని కాంగ్రెస్ అధినేత్రి సోనియా కూడా ప్రకటించారు. అయినా బిజెపి ఎందుకు వెనక్కి పోతుందో చెప్పాలి. ఢిల్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దీక్ష చేపట్టగానే హైదరాబాద్ బిజెపి కార్యాలయం లో, ఢిల్లీలో పోటీ దీక్షలు చేపట్టడం ద్వారా బిజెపి కుత్సిత రాజకీయాలను బయట పెట్టుకుంది. రాజకీయాల్లో పోటీతత్వం అభివృద్ధిలో చూపాలి. తాము ఈ అభవృద్ధిని చేసి చూపామని చెప్పగలగాలి. మహిళా బిల్లును సాధించామని గర్వంగా ప్రకటించుకునేలా చేయాలి. అలా ప్రజలకు ఛాలెంజ్ చేసి చూపాలి. లిక్కర్ కేసులో కవిత ఉంటే విచారణ చేస్తున్నారు. విచారణకు హాజారవుతానని కవిత చెప్పారు కూడా. ఆ కేసు వేరు. మహిళా బిల్లు వేరు. దీనిపై సమాధానం చెప్పాల్సింది బిజెపి నేతలే. కనీసం ప్రధాని మోడీని బహిళా బిల్లు గురించి ఏం చేద్దామని అడిగే ధైర్యం ఈ మహిళా మంత్రులకు, ఇక్కడ దీక్షలు విమర్శలు చేస్తున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఉందా అన్నది చెప్పాలి. రాజకీయాలు, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఉద్దేశించిన బిల్లులు పార్లమెంటులో ఆమోదం పొందడంలో విఫలమవుతున్నాయి. ప్రస్తుత లోక్‌సభలో మహిళా ఎంపీల ప్రాతినిధ్యం గతంలో కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, రాజకీయ పరంపరలో మహిళలు ఇప్పటికీ అట్టడుగున కొనసాగుతున్నారు. మహిళా బిల్లును 9 ఏళ్లుగా ఎందుకు తీసుకుని రాలేక పోతున్నారో కనీసం జాతికి సమాధానం చెప్పే దమ్ముందా అన్నది కూడా చెప్పాలి. పార్లమెంటులో దేనికీ సమాధానం చెప్పలేని వారు.. పోటీ ధర్నాలతో రాజకీయాలు చేయడం మినహా ఏమీ చేయలేరని బిజెపి నేతలు నిరూపించుకున్నారు. కవిత లిక్కర్ స్కామ్ వేరు. ఆమె ధర్నా చేస్తున్న అంశం వేరు. ఈ రెంటినీ ఒకే గాటన కట్టి విమర్శలు చేయడం సరికాదు. అలా అయితే లిక్కర్ కేసులో స్పందించినట్లుగానే మహిళా బిల్లుపైనా స్పందించాలి. దేశ ప్రజలను ఇంకెంత కాలం ఇలా మోసం చేస్తారన్నది కూడా తెలుస్తుంది. దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఉదాత్త



ఆశయాన్ని ఎవరు తుంగలో తొక్కారో ప్రజలకు తెలియదనుకోవద్దు. జనాభాలో సగానికి పైగా ఉన్న మహిళలకు చట్టసభల్లో మూడో వంతు రిజర్వేషన్లు కల్పించాలన్న లక్ష్యాన్ని నీరుగార్చింది ఎవరో కూడా ప్రజలకు తెలుసు. వారిని రాజ్యాధికారానికి దూరంగా ఉంచడం అన్నది పురుషాధిక్య అమంకారానికి పరాకాష్టగా చూడాలి. ప్రాతినిధ్య ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. ప్రధాని మోదీ పదేపదే చెప్తున్న 'బేటీ పడావో.. బేటీ బచావో' అనే నినాదం బీజేపీ ఊకదంపుడు ఉపన్యాసాలకు మాత్రమే పరిమితమైందని చెప్పాలి. మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుని రావాలంటే ముందుగా రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళల చదువులకు ఉదారం గా సాయం అందించాలి. పార్లమెంట్‌లో తొలి సారి 1996 లోనే మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. 27 ఏండ్లు గడిచినా ఈ బిల్లు ఆమోదానికి నోచుకోలేదంటే ఎవరు కారణమో కూడా ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాలి. దీంతో ఎవరు దీనికి మోకాలడ్డారో తెలుస్తుంది. 2008లో రాజ్యసభలో చివరిసారి మరో బిల్లును ప్రవేశపెట్టారు. ఇది 2010లో ఎగువసభ ఆమోదం పొందింది. కానీ, దీన్ని లోక్‌సభ సుమారు నాలుగేళ్లు పక్కన పెట్టింది. 15వ లోక్‌సభ ముగింపుతో ఈ బిల్లు సైతం వీగిపోయింది. రాష్ట్రాల అసెంబ్లీల లో మహిళల ప్రాతినిధ్యం 15 శాతం కంటే తక్కువగా ఉన్నది. ప్రస్తుతం దేశంలోని పశ్చిమబెంగాల్‌కు మాత్రమే ఒక మహిళ ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారు. 1998, 1999లో కూడా రాజ్యాంగ సవరణ ద్వారా మహిళలకు లోక్‌సభలో మూడింట ఒక వంతు మేర రిజర్వేషన్‌ను కల్పించడానికి ఉద్దేశించిన బిల్లులను ప్రవేశపెట్టారు. అయితే వీటి విషయంలో రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయం ఎప్పుడూ కుదరలేదు. 2008లో అప్పటి కేంద్ర న్యాయశాఖ మంత్రి బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టినప్పుడు కొంతమంది సభ్యులు మంత్రి చేతిలో నుంచి బిల్లు ప్రతులను లాక్కోవడానికి ప్రయత్నించి వికృతంగా ప్రవర్తించారు. బిల్లులో రిజర్వేషన్లు రావాలని పట్టుబట్టింది కూడా లాలూ, ములాయం పార్టీలే. లెఫ్ట్ పార్టీలు కూడా ఈ తరహానే డిమాండ్ చేస్తూ వచ్చాయి. నిజానికి ముందుగా మహిళా బిల్లును ఆమోదించి తరవాత.. అందులో ఏ వర్గానికి ఎంత శాతం కేటాయించాలన్నది చర్చించాలి. ఈ బిల్లు పట్టాలకెక్క పోవడంలో పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తున్నా అందరి పాత్రా ఉందనే చెప్పాలి. ఈ బిల్లుపై ఎంపీలకు ఎంత చిత్తశుద్ధి ఉన్నదో అర్థమవుతున్నది. 2019 లోక్‌సభ ఎన్నికల మ్యానిఫెస్టోలో బీజేపీ, కాంగ్రెస్ ఈ అంశాన్ని చేర్చాయి. మహిళలకు లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో 33 శాతం సీట్ల రిజర్వేషన్ కల్పిస్తామని ఈ పార్టీలు పేర్కొన్నాయి. అయితే పార్లమెంట్‌లో ఈ బిల్లును ప్రవేశపెట్టడం కోసం కేంద్రం తీసుకున్న చర్యలపై 2019 డిసెంబర్‌లో అప్పటి న్యాయ శాఖామంత్రి, బీజేపీకి చెందిన రవిశంకర్ ప్రసాద్ రాజ్యాంగ సవరణ కోసం ఒక బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి ముందు అన్ని రాజకీయపార్టీల మధ్య ఏకాభిప్రాయం తీసుకుని రావాల్సిన అవసరం ఉన్నదన్నారు. కానీ ఆ ప్రయత్నాలు చేయలేదు. ఇప్పటికైనా బిజెపి మహిళా బిల్లుపై నోరు మెదపాలి. కుత్సిత రాజకీయాలు పక్కన పెట్టాలి. కవిత రాజకీయం చేస్తే..బిజెపి కూడా రాజకీయం చేస్తుందా అన్నది చెప్పాలి. రాజకీయాలు చేస్తూపోతే మహిళా బిల్లు వస్తుందా అన్నది కూడా బిజెపి నేతలు చెప్పాలి. అందువల్ల ఇలాంటి రాజకీయాలను పక్కన పెట్టి కవితతో సంబంధం లేకుండా మహిళా బిల్లుపై చిత్తశుద్ధిని బిజెపి చాటుకోవాలి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## విద్యవిలువ

సుగుణమ్మ భర్తను కోల్పోయి రెండు పాడి పసువులతో జీవనం గడుపుతూ తన పదేళ్ళ కుమారుడు రామంతో జీవిస్తుండేది. చదువుపై ఆసక్తిలేని రామం క్రమంగా బడికివెళ్ళకుండా చెరువుల్లో ఈతవేస్తూ, గేదెలు కాసే వారితో ఆటలు ఆడుతూ ఉండేవాడు. ఒకరోజు సుగుణమ్మ అన్నయ్య ఊరినుండి రామం వాళ్ళఇంటికి వచ్చాడు.

రామం చదవడంలేదని తన అన్న వద్ద తనబాధను చెపుకుంది సుగుణమ్మ." బాధపడకమ్మ వాడు చదవగలడు అనే ఆత్మవిశ్వాసాన్ని



మొదట రామంలో కలిగించాలి, నాతో రామాన్ని మాఊరు తీసుకు వెళతాను. నాలుగురోజులు ఉండివస్తాడులే " అని రామాన్ని తమఊరైన గుంటూరు తీసుకువెళ్ళాడు.

మరుదినం ఊరు చూడటానికి తనమామయ్య మోటర్ సైకిల్ పై బయలు దేరాడు.కొంతదూరం వెళ్ళినతరువాత పోలీసులు దారిలో వెళ్ళే వాహనాలను పక్కగా వెళ్ళమని హెచ్చరిస్తున్నారు.

రాము ఉన్న వాహనం కలక్టెర్ ఆఫీస్ ఎదురుగా పోలీసులు ఆపారు. ఇంతలో కలక్టెర్ గారు కారులో వచ్చిదిగడంతో అంతా ఆయనకు సెల్యూట్ చేస్తు వినయంగా ఆయనను అనుసరించారు. ఇదంతాచూసిన రామం" మామయ్య ఆయన ఎవరు?పోలీసులతోసహా వీళ్ళంతా ఆయనను చూసి ఎందుకు భయపడుతున్నారు" అన్నాడు.

"ఆయన కలెక్టరుగారు, అంటే ఈజిల్లాకి ప్రథమ పౌరుడు. ఈజిల్లా అంతా ఆయన ఆధీనంలో నడుస్తుంది, అయినా ఇలాంటి పదవులు నిర్వహించాలంటే ఆత్మవిశ్వాసంతో బాగాచదవాలి. నువ్వుబాగా చదివి మంచి మార్కులు సాధిస్తే చాలు, మంచి ఉద్యోగం లభిస్తుంది.

ప్రతి మనిషికీ తమపై తమకు నమ్మకం ఉండటం చాలా అవసరం. దీనినే ఆత్మ విశ్వాసం అని అంటారు." నేను చేయగలను" అని అనుకునేదే ఆత్మవిశ్వాసం. ఆత్మవిశ్వాసం ఉంటే ఎవరైనా ఏదైనా చెయ్యగలరు. ప్రతిభ ఉండి ఆత్మవిశ్వాసం లేకపోతే ఏ రంగంలోనైనా సరిగ్గా రాణించలేరు. ఆత్మవిశ్వాసం అనేది మనిషికి ఒక దివ్యౌషధంలా పని చేస్తుంది. అనుకున్న పనిని అనుకున్నట్టు సాధించడానికి ఆత్మవిశ్వాసం చాలా తోడ్పడుతుంది. ఎంత బాగా ఆత్మవిశ్వాసం ఉంటే అంత బాగా మనం జీవితంలో పైకి రావచ్చు.ముందు మన మీద మనకి సరైన అవగాహన ఉండాలి. ఈ అవగాహనే మన మాటల్లో ధ్వనిస్తుంది. దీనివల్ల మనలో ఎంత ఆత్మవిశ్వాసం ఉందో అవతలి వారికి తెలుస్తుంది. ఏ విధమైన తప్పుడు ఆలోచనలకి మన మనసులో చోటు ఉండకూడదు. దీనివల్ల మన ఆత్మవిశ్వాసం దెబ్బతినే అవకాశం ఉంది.

మన ఆత్మవిశ్వాసాన్ని మెరుగుపరిచే కొన్ని అంశాలు ఉన్నాయి. అవి

ఇతరులను గౌరవించాలి.

మంచి ఉపన్యాసాలు వినాలి.

ఎవరైనా మంచి పనులు చేసినప్పుడు వారికి కొన్ని మంచి మాటలు చెప్పాలి.

ఎప్పుడూ ముందు వరసలోనే కూర్చోవాలి.

వేదికపై ఎక్కి మాట్లాడగలగాలి.

మన పని మీదే ఎక్కువ సమయం కేటాయించాలి.

మనలో ఉన్న ఆత్మవిశ్వాసం మన తోటి వాళ్ళలో కూడా ఆత్మవిశ్వాసం నింపగలదు. మనవాళ్ళ విశ్వాసాన్ని మనం చూరగొనడమే మనలో ఉన్న ఆత్మవిశ్వాసానికి ప్రతీక. విజయం సాధించిన వారికి, సాధించని వారికి మధ్య తేడా ఈ ఆత్మవిశ్వాసమే అని మనమంతా తెలుసుకోవాలి.

ఔషదం తీసుకునే సమయంలో అది చేదుగానే ఉంటుంది కాని అదిశరీరంలోనికివెళ్ళి స్వస్థతను చేకూర్చుతుంది.విద్యకూడా అంతే చదివే సమయంలో ఇబ్బందిగానే ఉంటుంది ఉత్తీర్ణత పోందాక దానివిలువ తెలుస్తుంది.అయినా నువ్వు చదవవుగా!నీకు తెలియదా? విద్యలేనివాడు వింతపసువు అని' అన్నాడుమామయ్య. రెండురోజులఅనంతరం రామం ఊరు చేరినదగ్గరనుండి బుద్దిగా బడికివెళ్ళి శ్రద్ధగా చదవసాగాడు. రామంలో వచ్చిన మార్పుకు సంతోషించిన సుగుణమ్మ వాళ్ళఅన్నయ్యకు ఫోన్ చేసి'అన్నయ్య నువ్వు రామానికి ఏంచెప్పేవోకాని చక్కగా బడికివెళు తున్నాడు చాలాశ్రద్ధగా చదువుతున్నాడు'అన్నది.

నేను రామానికి విద్యవిలువ తెలియజేసాను. నాలుగు గోడలమధ్య నిర్బంధంగా నేర్పేవిద్య విలువ వాడికి తెలియజేసాను. బాగాచదవడంవలన ప్రయోజనం స్వయంగా తెలుసుకోవడంవలన రామంలో విద్యపైన అవగాహన కలిగింది.విద్య మానోవికాసంతోపాటు సఘంలో గౌరవం పెంచుతుంది అని రామం విద్య విలువ తెలుసుకున్నాడు' అన్నాడు రామం మామయ్య.

–డా.బెల్లంకొండ నాగేశ్వరరావు
చెన్నయ్. 9884429899

## పాండిత్యానికి ప్రతి రూపం విద్వన్మణి రాజన్న శాస్త్రి

### మార్చి 11... రాజన్న శాస్త్రి వర్ధంతి

నిరంతర పఠన మందే మనసును లగ్నం చేసి, సిద్ది పొందిన సాహితీ తాపసి కొరిడె రాజన్న శాస్త్రి. కావ్య వ్యాఖ్యల్లో మల్లినాథసూరి వలె, శాస్త్ర వ్యాఖ్యలలో అభినవ గుప్తుని వలె, శ్లేష రచనలో శ్రీహర్షుని వలె,



కమనీయ కవితలో కాళిదాసు వలె వచన రచనలో దండి వలె, ప్రసంగాలలో కవిసామ్రాట్ వలె భాసించిన బహుముఖ ప్రజ్ఞాశాలి రాజన్న శాస్త్రి. వేద వేదాంగ శాస్త్ర ఆగమ సకల కళలకు కాణాచి అయిన ధర్మపురి క్షేత్రంలో 1933 జూన్ 2న జన్మించిన శాస్త్రి, ఇంటి వద్ద వేద సంస్కృత అధ్యయనాలు చేసి, మహారాష్ట్ర, గుజరాత్, ఇతర ప్రాంతాలలో లబ్ద ప్రతిష్టులైన తాడూరి బాలకృష్ణ శాస్త్రి వద్ద కావ్య పాఠాలు, పాలెపు వేంకటరాయ శాస్త్రి చెంత, అద్వైత పూర్వ మీమాంసాదులను అభ్యసించారు. సంస్కృతాంధ్రాలలో ప్రైవేటుగా పరీక్షలు రాసి ఉపాధ్యాయ, అధ్యాపక స్థాయి నుండి, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్య స్థాయికి, స్వయం కృషితో చేరుకున్నారు. మనోహర కవితాధారలను స్రవించడమే కాకుండా, అమర భాషలు శ్లేషలో రెండర్థాలతో "బలి పుష్ట విలసితం"అనే పేరుతో కాకి, రాజకీయ నేతక్షుద్రవ్యంలో సమానులే అనే భావం ప్రకటితమ య్యేలా, ఆయన ద్వర్ధి లఘు రచన సమస్త భారతావనిలో అభిమాన పాత్రతకు కారణమైంది. అలాగే , "గణనాయక స్తవం" పేరుతో రచన... పైకి గణపతి ప్రార్ధన, తరచి చూడ, లోన నాయకుల ప్రస్తావన ఇమిడించుకుంది. "మధుపవి గీతి" లో తేనెను త్రాగుతున్న తుమ్మెదను వర్ణిస్తూ త్రాగుబోతు దుశ్చర్యలను శ్లేషార్థంతో విరచించారు. హరిహర స్తుతి మరో శ్లేష కావ్యం. చలన చిత్రాలు కళ, విజ్ఞానం అందించాల్సిన సాధనాలుగా ఉండాలని, కానీ అది హింస, అశ్లీలతతో కూడి ఉంటున్నాయని ఆవేదన భరిత సామాజిక బాధ్యతలు వ్యక్తీకరించారు. అలంకార శాస్త్ర గ్రంథం పరిష్కారమే కాకుండా, అల్లసాని పెద్దనామాత్యుని "మను చరిత్ర" లోని ధ్వని సిద్ధాంత అనువర్తనాన్ని పరిశోధన గ్రంథ రూపంలో వెలువరించి, ప్రతిభను చాటి చెప్పి, డాక్టరేట్ పొందారు. చిన్నయసూరి బాల వ్యాకరణానికి వ్యాఖ్యానం రాశారు. మరో రచన తారావళి గ్రంథం పండితామోదం పొంది, దివంగత ప్రధాని పీ.వీ.నరసింహా రావు ద్వారా సన్మానితుల చేసింది. దివాకర్ల సాహితి ట్రస్టు నుండి పురస్కార గ్రహీతలు అయినారు. స్వర్ణ భారతి పురస్కారం లభించింది. హైదరాబాద్ సంస్కృత భాషా ప్రచార సమితికి "వైస్ ఛాన్సలర్" గా పనిచేసి సంస్కృత భాషామ తల్లికి నీరాజనాలు అందించే కృషి జరిపారు. దివాకర్ల పండిత మండలిలో "భువన విజయం' భారతా వరణం, శ్రీనాథ కనకాభిషేకాది రూపకాలలో విభిన్న పాత్రలు ధరించి జీవం పోశారు. తాము పుట్టువు నొంది, పెరిగిన ధర్మపురి క్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహుని సుప్రభాత శ్లోకాలు, నిత్య ఉషోదయ ప్రతిధ్వనులుగా, కొనసాగుతూ వస్తున్నాయి. భర్తృహరి శతక త్రయంకు సంబంధించి చతుర్థ శతకం పేరున, 1987 లో "ఓరియంటల్ కాన్ఫరెన్స్" లో నూతన ఆవిష్కరణలు గావించి, విశేషాలను వివరించారు. "వసుమతీ వసుధాకరం" పేరుతో రాసిన సంస్కృత నాటకం, నాలుగు దశాబ్దాల నాటి సంస్కరణలపై వెలుగొంది ఆకాశవాణి కేంద్రం ద్వారా ప్రసారమై, సంస్కృత భారతిలో ప్రచురితమైంది. "వింశతి శతా బ్దీయ సంస్కృత కావ్యామృతం" లో భారత.దేశ వాసులకు సుపరిచితులైన, 20 మంది మహాకవుల సరసన స్థానాన్ని పొందారు. షోడశ్రీ అనే 16 మంది భారతీయ సంస్కృత కవుల పరిచయంలో, రాజన్న శాస్త్రి కవిత్వం ముద్రితంగా నిలిచింది. "నిబంధ రత్న సముచ్చయము", సరస్వత సుషమం, సూర్యోదయం, సాగరికా, సంవిద్, అమృతలతా, సంస్కృత శోధనా, సంస్కృత భారతి, మధురవాణి లాంటి అనేక పత్రికలలో వచ్చిన తమ రచనలను సంకలనం గావించారు. 3,500 శ్లోకాలతో కూడిన "ధర్మపురి క్షేత్ర మహాత్మ్యం" క్రీస్తుశకం 930 నాటి, ప్రాచీన తాళపత్ర గ్రంథాల్ని, స్థానికులు పండితులు కశోజ్ఞల సదాశివ శాస్త్రికి సహకరించి, పరిష్కరించి, దేవస్థానానికి ప్రచురణార్థం అందజేశారు. లక్ష్మీ నరసింహ సుప్రభాతం, ప్రపత్తి, కాళేశ్వర స్తుతి, హరిహర స్తుతి లాంటి దేవత స్తుతులతో తమ కవిత మాధుర్యాన్ని రంగరించారు. తమ పాండిత్య ప్రతిభతో యావత్ దేశానికి బహుముఖీన సాహిత్య సేవలందించి, తెలంగాణ పూర్వ పండిత సంప్రదాయ వారసునిగా, ప్రతినిధిగా నిలిచిన కొరిడె రాజన్న శాస్త్రి, 2013 మార్చి 11న పాంచభౌతిక శరీరాన్ని త్యజించి, పర బ్రహ్మలీనులైనారు.



–ఆర్కె సంగనభట్ల
9440595494

# కవితా..ఓ కవితా!

### దేశ మహిళా లోకానికి మేల్కొలుపు
### జాతీయ రాజకీయాల్లో బిఆర్ఎస్‌కు తొలి అడుగు
### మున్ముందు మరింతగా చొచ్చుకు పోయే ఛాన్స్
### భాష,హావభావాలతో ఆకట్టుకున్న కవిత

**న్యూఢిల్లీ,మార్చి10:** బిఆర్ఎస్ జాతీయ రాజకీయాలకు తొలి అడుగు పడింది. దేశానికి సంబంధించిన ఓ పెద్ద సమస్యను ప్రజల దృష్టికి తీసుకుని వచ్చే క్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేపట్టిన దీక్ష దేశ ప్రజలను ఆలోచన చేసేలా చేసింది. దేశంలోని మహిళలంతా ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లుపై కవిత ప్రకటించిన యుద్ధం బిజెపికి కనువిప్పు అయినా.. కాకున్నా.. దేశంలో బిఆర్ఎస్ పోరాటానికి మాత్రం పునాది పడిందనే చెప్పాలి. అంతకు మించి కవిత తన హిందీ ప్రావీణ్యంతో ఉత్తరాదిని ఆకట్టుకునే నాయకురాలిగా కూడా ఎదగగలదని నిరూపించారు. ఉత్తరాదిలో ఎంతగా ఇంగ్లీషు ప్రావీణ్యం ఉన్నా వారు హిందీకే ప్రాధాన్యం ఇస్తారు. ఈ క్రమంలో కవిత తన మీడియా సమావేశంలోనూ, దీక్షా శిబిరంలోనూ మాట్లాడిన తీరు ఎంతో హుందాగా,హృద్యంగా కూడా ఉంది. సమస్యను సూటిగా చెప్పగలరని నిరూపించారు. తెలుగు వారిని, ముఖ్యంగా తెలంగాణ వారిని ఇప్పటికే ఆకట్టుకున్న కవిత ఇక దేశ ప్రజలను ఆకట్టుకోవడంలో ఏ మాత్రం సందేహం లేదని నిరూపించారు. తన వాగ్ధాటిని ఇకముందు మరింతగా ప్రదర్శించే అవకాశాలు ఎన్నో ఉన్నాయి. జాతీయ రాజకీయాల్లోకి వెళుతున్న బిఆర్ఎస్ కవితను జాతీయ నేతగా ప్రోత్సహించడం ద్వారా మహిళా బలగాన్ని సమీకరించు కునే అవకాశం వచ్చింది. తెలంగాణ జాగృతి లాగా భారత జాగృతి కూడా దూసుకుని పోతుందనడంలో సందేహం లేదు. సమస్యలను ప్రజెంట్ చేయడంలో కవితకు నైపుణ్యం ఉందని ఢిల్లీ మీడియా కూడా ప్రశంసిస్తోంది. జాతీయ సమస్యలను ప్రస్తావిస్తూ కవితతో పాటు ఇక వాగ్ధాటి కలిగిన నేతలను ఎంచుకుని ముందుకు సాగాల్సిన బాధ్యత ఇప్పుడు కెసిఆర్‌పై ఉంది. బిజెపిని ఢీకొనాలంటే వాగ్ధాటితో సమస్యలను ఎత్తిచూపే నాయకత్వం అవసరం. అలాంటి కోవలో అనేకులను ఎంచుకోవాల్సి ఉంది. కవితను పూర్తిగా జాతీయ రాజకీయాల్లో కొనసాగేలా చేయగలగాలి. ఇకముందు ఎంపిలను, ఎంపిక చేసుకునే క్రమంలో హిందీ,ఇంగ్లీష్ ప్రావీణ్యంతో పాటు వాగ్ధాటి ఉన్న




నేతలను ఎంచుకుంటే తప్ప బిఆర్ఎస్ లక్ష్యం నెరవేరదు. 'తెలంగాణ జాగృతి సంస్థ' అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల విశిష్టతను ఖండాంతరాలకు వ్యాప్తిచెందేలా కృషిచేశారు. బతుకమ్మ పండగను అధికారికంగా నిర్వహించేస్థాయికి తీసుకొచ్చారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం అసెంబ్లీలో ప్రతిష్టించే దాకా అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం దేశవ్యాప్తంగా మహిళలను ఐక్యం చేసి ఢిల్లీ వేదికగా జంతర్‌మంతర్‌లో ధర్నా చేపట్టారు. ఈ నేపథ్యంలో కవిత దీక్షకు దేశవ్యాప్తంగా మద్దతు లభించింది. దేశంలో ఉన్న మహిళలను కూడగట్టడంలో..వారిని ఆలోచించేలా చేయడంలో కవిత విజయం సాధిస్తారు. ఆ సంకల్పం, తపన ఆమెకు మెండుగా ఉంది.. ఇలాంటి మరెన్నో సమస్యలతో ముందుకు సాగితే ఆమె తప్పకుండా జాతీయ రాజకీయాల్లో ఓ ఫైర్ బ్రాండ్ కాగలదు. ఇక మహిళా రిజర్వేషన్ల విషయానికి వస్తే ఇది బిజెపి ఎజెండాలో ఉన్నదే. దానినే తీసుకుని కవిత తన పోరాటానికి శ్రీకారం చుట్టారు. ఈ రకంగగా అటు భారత జాగృతి కూడా ప్రజల్లో చొచ్చుకు పోగలదు. లిక్కర్ స్కామ్ అన్నది చిన్న విషయం. ఆదానీకి చేస్తున్న మేళ్లతో పోలిస్తే ఇదో సమస్యే కాదు. పోరాటలకు తగ్గట్లుగా దేశ రాజకీయాలు అనుకూలంగా ఉన్నయనడంలో సందేహం లేదు. మహిళల ఎజెండాను కవిత మరింతగా దేశంలో చొచ్చుకుని పోయేలా చేయగలిగారనడంలో సందేహం లేదు.

# ఇక జగన్‌కు విశాఖ ఉక్కు సెగ

విశాఖకు రాజధానిని మారుస్తానని, త్వరలోనే తన నివాసం కూడా విశాఖే అని చెబుతున్న సిఎం జగన్ ఇక వివ్శాక ఉక్కు ఆందోళనలను ప్రత్యక్షంగా ఎదుర్కోక తప్పదు. ఆరునూరైనా విశాఖ ఉక్కును తుక్కుగా అమ్మేస్తామన్న కేంద్రం ప్రకటనతో ఇప్పటికే విశాఖ ప్రజలు,కార్మిక సంఘాలు,రాజకీయ పార్టీలు భగ్గుమంటున్నాయి. మా ప్రాణాలైనా అర్పిస్తాం.. కానీ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరణ కానివ్వబోం.. అంటూ కార్మిక సంఘాలు స్పష్టం చేశాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కేంద్ర ప్రభుత్వం కుండ బద్దలు కొట్టేసింది. ఏ మాత్రం అనుమానాల్లేకుండా ప్లాంట్ ప్రైవేటీకరణ తథ్యమని ప్రకటించింది. ప్లాంట్ కేంద్రానిదని.. ఇందులో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రమేయం లేదంటూ అనవసర జోక్యం ఆపాలన్నట్టుగా చెప్పకనే చెప్పింది. ఈ క్రమంలో జగన్ బస ఇక విశాఖకు మారితే ఉక్కు ఫ్యాక్టరీపై వైఖరి ఎలా ఉంటుందో చెప్పాల్సి ఉంటుంది. నిరంతర ఆందోళనలకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. అమరావతిని అణచివేసినట్లు విశాఖ ఆందోళనలను అణివేయాలనుకుంటే మొదటికే ముప్పు రాగలదు.

విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు అనే నినాదంతో విశాఖసాగర తీరం నిత్యం హోరెత్తుతోంది. వైజాగ్ స్టీల్ పరిరక్షణ నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగిపోతోంది. ప్రధాని మోడీ డౌన్ డౌన్ అంటూ కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతున్నారు. వైజాగ్ స్టీల్ పరిరక్షణ నినాదాలరతో ఆ ప్రాంతమంతా మార్మోగిపోతోంది. ప్రధాని మోడీ డౌన్ డౌన్ అంటూ కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళనలను కొనసాగిస్తున్నారు. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిరంతరంగగా సాగుతున్నాయి. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను నిరసిస్తూ ఉక్కు కార్మికులు, నిర్వాసితులు చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. కేంద్రం తీరుకు నిరసనగా నిరంతర ఆందోళనలకు ఉక్కు పోరాట కమిటీ పిలుపునిచ్చింది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలు పోరాడుతున్నా వెనక్కి తగ్గకపోవడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శమన్నారు. రాష్ట్ర ప్రజలంతా కలిసి బిజెపిని భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు, బంద్‌లు జరుగుతుంటే కేంద్రానికి అర్థం కావడం లేదా? అని ప్రశ్నిస్తున్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోకపోతే విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. మొత్తంగా కార్మిక సంఘాల నిరసనలతో స్టీల్ సిటీ భగ్గుమంటోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గూడుపుఠాని బయట పడడంతో మోదీ, జగన్ తీరును ఎండగడుతున్నారు. వైసీపీ ప్రభుత్వం అక్కడ మద్దతు ఇస్తూనే మరోవైపు నిరసనలకు సంబంధించి పిలుపు కూడా ఇస్తోంది. విశాఖ ఉక్కులో




కేంద్ర ఈక్విటీని ఉపసంహరించుకోవడం వల్ల పెద్దఎత్తున పెట్టుబడులు ప్రవేశిస్తాయని, విస్తరణకు, సామర్థ్యం పెంపునకు, అధునాతన టెక్నాలజీ ప్రవేశపెట్టడం, మెరుగైన యాజమాన్య పద్ధతులను అవలంబించ వచ్చని చేస్తున్న ప్రకటనలు కార్మికులను ఊరడించడం లేదు. దీనివల్ల ఉత్పాదకత పెరగడమే కాక.. ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు పెరుగు తాయని నమ్మబలుకుతున్నారు. అమ్మకం కోసం నియమ నిబంధనలను ఖరారు చేసే సమయంలో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులు, వాటాదారులకు ప్రయోజనం కలిగే విధంగా వ్యవహరిస్తామని.. అందుకు అనుగుణంగా వాటాల కొనుగోలు ఒప్పందంలో తగిన అంశాలను చేరుస్తామని స్పష్టం చేశారు. అయితే ఇంతకాలంగా కొనసాగుతున్న ఉక్కు ఉద్యమ సెగ ఇప్పుడు ఇక జగన్‌కు నేరుగా తాకనుందనడంలో సందేహం లేదు.

# సోనియాకో రూల్..కవితకో రూలా

**రాజయ్యకో న్యాయం...కవితకో న్యాయమా**

**బండి, కిషన్ రెడ్డిలు కాగితపు పులులు**

**మండిపడ్డ పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి**

**పెద్దపల్లి,మార్చి10(ప్రజామంటలు):** నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ నాయకురాలు సోనియా పట్ల వ్యవహరించనట్లు.. లిక్కర్ కేసులో కవిత పట్ల ఎందుకు వ్యవహరించడంలేదని పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇదంతా ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారన్న ఆయన.. అవినీతి ఆరోపణలు వచ్చిన రాజయ్యను బర్తరఫ్ చేసిన కేసీఆర్.. ఇన్ని ఆరోపణలు ఎదుర్కొంటున్న కవితపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేపర్ పులుల్లా టీవీల ముందు రంకెలేయొద్దని రేవంత్ రెడ్డి అన్నారు. ఈడీ, సీబీఐ బీజేపీ జేబు సంస్థలన్న ఆయన.. బండి సంజయ్ వ్యవహారం గురవిందగింజ చందంగా ఉందని వ్యాఖ్యలు చేశారు.

బండి సంజయ్ వచ్చే ఎన్నికల్లో కరీంనగర్ ఎమ్మెల్యేగా గంగుల కమలాకర్ పై పోటీ చేస్తారో లేదో చెప్పాలని రేవంత్ డిమాండ్ చేశారు. గతంలో పోటీ చేసిన సంజయ్.. ఇప్పుడు పోటీ చేయకపోతే... బీజేపీకి, బీఆర్ఎస్ కి మధ్య చీకటి ఒప్పందం ఏమిటో ప్రజలు గుర్తిస్తారని చెప్పారు. లిక్కర్ స్కాం కేసులో ఏం జరుగుతుందో ఈడీ అధికారులు ఇప్పటి వరకు వివరణ ఇవ్వలేదని ఆయన ఆరోపించారు.

ఈ విషయంపై మౌనంగా ఉంటున్న కేసీఆర్ బండి సంజయ్ కి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు.



కేసీఆర్ అవినీతిపై తాను ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎందుకు విచారణ చేపట్టలేదు? అని ప్రశ్నలు సంధించారు. కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారని ప్రధాని, కేంద్ర మంత్రులు చెప్పారని, అయినా కేసీఆర్ అవినీతిపై ఎందుకు విచారణ చేపట్టలేదని మండిపడ్డారు. మీకున్న కుమ్మక్కు రాజకీయాలు ఏమిటి? అని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వివేకా హత్య కేసులో హైకోర్టు కీలక నిర్ణయం

**అవినాశ్‌ను అరెస్ట్ చేయొద్దని ఆదేశాలు**

**హైదరాబాద్,మార్చి10(ప్రజామంటలు):** వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐకి తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కడప ఎంపీ అవినాష్ రెడ్డిని సోమవారం వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశించింది. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించిన రికార్డులు, ఫైల్స్‌ను హార్డ్ డిస్క్‌లో భద్రపరించి ఈ నెల 13 లోగా సమర్పించాలని సీబీఐకి సూచించింది. తదుపరి విచారణ సోమవారానికి వాయిదా వేసింది. అయితే మంగళవారం అవినాష్ రెడ్డి సీబీఐ కోర్టు ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. మరో వైపు వివేకానందరెడ్డి హత్య జరిగిన సమయంలో దొరికిన లేఖను సమర్పించాలని కోర్టు సూచించింది. తనను అరెస్ట్ చేయకుండా ఆదేశివ్వాలంటూ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు విచారించింది. ఈ పిటిషన్ పై విచారణ సందర్భంగా అవినాష్ రెడ్డి తరపు న్యాయవాది పలు అంశాలను హైకోర్టుకు వివరించారు. రెండుసార్లు సీబీఐ అవినాష్ రెడ్డిని విచారించిందని అతని తరపున న్యాయవాదులు హైకోర్టుకు తెలిపారు. ఈ సమయంలో అవినాష్ రెడ్డి సీబీఐకి ఇచ్చిన స్టేట్‌మెంట్ విషయంలో అనుమానాలున్నాయన్నారు. ఎందుకంటే అవినాష్ స్టేట్ మెంట్ పై సీబీఐ అధికారులు సంతకాలు చేయలేదని కోర్టుకు వెల్లడించారు. అవినాష్ రెడ్డిని విచారించిన సీబీఐ అధికారి స్టేట్‌మెంట్ ను ఎడిట్ చేసినట్లు అనుమానాలున్నాయన్నరు. ఆడియో, వీడియో రికార్డు చేయాలని కూడా అవినాష్ రెడ్డి న్యాయవాది కోర్టును కోరారు. ఈ సమయంలో వైఎస్ అవినాష్ రెడ్డిని విచారించే సమయంలో ఆడియో, వీడియో రికార్డు చేశారా అని సీబీఐ తరపు న్యాయవాదిని హైకోర్టు ప్రశ్నించింది. అయితే ఎంపీ అవినాష్ రెడ్డి స్టేట్ మెంట్ ఆడియో, వీడియో రికార్డ్ చేసినట్టుగా సీబీఐ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వివేకానంద్ రెడ్డి హత్య కేసులో అసలు నేరస్థుడు ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డినే అని అవినాష్ రెడ్డి తరపున




న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. అవినాష్ ను విచారణకు పిలిచి అరెస్ట్ చేసే అవకాశం ఉందని..ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలన్నారు. సీబీఐ విచారణకు పూర్తిగా సహకరిస్తున్నామన్నారు. అటు అవినాష్ రెడ్డి దాఖలు చేసిన రిట్ పిటీషన్ లో వైఎస్ వివేకానంద రెడ్డి కూతురు సునీత రెడ్డి ఇంప్లీడ్ అయ్యారు. తనపై వ్యక్తిగతంగా కూడా ఆరోపణలు చేసినందున తమ వాదనలు వినాలని హైకోర్టును ఆమె అభ్యర్థించారు. మరో వైపు ఈ కేసు విచారణ కోసం సీబీఐ ఆఫీసుకు ఉదయమే అవినాష్ రెడ్డి హాజరయ్యారు. మూడో సారి విచారణకు హాజరు కావడంతో అరెస్ట్ చేస్తారేమో నన్న ఉద్దేశంతో పులివెందుల నుంచి పెద్ద ఎత్తున అవినాష్ రెడ్డి అనుచరులు తరలి వచ్చారు. అయితే అరెస్ట్ చేయొద్దంటూ కోర్టు ఆదేశించడంతో సీబీఐ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేసే అవకాశాలు లేకుండా పోయాయి. సీబీఐ ఎస్పీ శుక్రవారం మధ్యాహ్నం 2:30 గంటలకు కోర్టుకు వచ్చి అవినాష్ రిట్ ఫిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేశారు. అనంతరం హైకోర్టు సోమవారం వరకు అవినాష్ రెడ్డి అరెస్ట్ చేయొద్దని ఆదేశించింది. దీంతో ఈ కేసుకు సంబంధించి ఎంపీ అవినాష్‌రెడ్డికి స్వల్ప ఊరట లభించినట్లైంది.

అవినాష్‌రెడ్డి విచారణను వీడియో రికార్డింగ్ చేస్తున్నట్టు సీబీఐ పేర్కొంది. వీడియో, ఆడియో రికార్డ్‌లు ఎప్పుడు సమర్పిస్తారని న్యాయస్థానం అడగ్గా తాము ఇప్పుడే కోర్ట్‌కి సమర్పించడానికి సిద్ధంగా ఉన్నామని సీబీఐ ఎస్పీ రాంసింగ్ కోర్ట్‌కు తెలిపారు. అవినాష్ రెడ్డి నిందితుడా లేక సాక్షియా అని న్యాయస్థానం ప్రశ్నించగా.. 160 సీఆర్‌పీసీ కింద అవినాష్ రెడ్డికి నోటీసులు ఇచ్చామని, సాక్షిగా పరిగణించిన ఈకేసులో అవసరమైతే అవినాష్ రెడ్డిని, భాస్కర్ రెడ్డిని అదుపులోకి తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. హత్యాస్థలిలో దొరికిన లేఖ తమ వద్దే ఉందని హైకోర్టుకు సీబీఐ చెప్పింది. లేఖపై సీఎఫ్ఎస్ఎల్ అభిప్రాయం తీసుకున్నామని, తీవ్ర ఒత్తిడిలో లేఖ రాసినట్లు సీఎఫ్ఎస్ఎల్ తెలిపిందని సీబీఐ పేర్కొంది. మరోవైపు సునీత ఇంప్లీడ్ పిటిషన్‌పై అభ్యంతరం ఉందా అని హైకోర్టు అడిగింది. సోమవారం రోజు విచారణకు రావాలని అవినాశ్ రెడ్డిని కోరతామని రాంసింగ్ కోర్టుకు తెలిపారు. అయితే సోమవారం న్యాయస్థానంలో విచారణ ఉంది కదా అని గుర్తు చేసింది. దీంతో మంగళవారం విచారణ చేస్తామని సీబీఐ తెలిపింది.

# ముగిసిన ఎమ్మెల్సీ కవిత దీక్ష

**మహిళా రిజర్వేషన్ల కోసం పోరు**

**బిల్లు పాసయ్యే వరకు పోరాటం చేస్తామన్న కవిత**

**బిజెపి తలచుకుంటే బిల్లు పాసవుతుందని వెల్లడి**

**కవితకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేసిన కేశవరావు**

**న్యూఢిల్లీ,మార్చి10(ప్రజామంటలు):** జంతర్‌మంతర్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేపట్టిన దీక్ష ముగిసింది. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం పోరాటం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు జాతీయ మహిళల సమస్య అని, మహిళా రిజర్వేషన్ బిల్లు రాజకీయ సమస్య కాదని కవిత అన్నారు. ఇది ఏ ఒక్క పార్టీకి చెందిన అంశం కాదని, మహిళా రిజర్వేషన్ బిల్లు తెచ్చేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఆమె డిమాండ్ చేశారు. దీని కోసం దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు పోరాడాలని, పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టేందుకు రాష్ట్రపతి చొరవ తీసుకోవాలని కవిత అన్నారు. మరోవైపు... ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. శనివారం ఎమ్మెల్సీ కవిత విచారణ జరగాల్సి ఉంది. అయితే అరుణ్ రామచంద్ర పిళ్ళై ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కి ఇచ్చిన వాంగ్మూలాన్ని ఉపసంహరించుకోవడానికి అవకాశం ఇవ్వాలని కోరుతూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో దరఖాస్తు చేశారు. ఇకపోతే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టిన నిరాహార దీక్షవిజయవంతం అయింది. సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్సీ కవితకు ఎంపీ కే కేశవరావు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. ఇది ఒక్క రాష్ట్రానికి సంబంధించిన సమస్య కాదని తెలిపారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు కోసం మా పోరాటం కొనసాగుతోంది. మహిళా రిజర్వేషన్ సాధించే వరకు విశ్రమించేది లేదు. మోదీ సర్కార్ తలచుకుంటే ఈ బిల్లు పాసవుతుంది. డిసెంబర్‌లో పార్లమెంట్ సమావేశాలు ముగిసే వరకు పోరాడుతూనే ఉంటాము. రాష్ట్రపతికి కూడా మేము విజ్ఞప్తి చేస్తున్నాం. ఇవాళ ప్రారంభించిన ఈ పోరాటం ఇంకా ఉధృతమవుతుంది. మహిళా బిల్లు ఓ చారిత్రక అవసరం.. సాధించి తీరాలి అని కవిత స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం చేపట్టిన దీక్షకు మద్దతు ఇచ్చిన పార్టీలకు ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దీక్షకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. ఢిల్లీ మహిళా నేతలకు, విద్యార్థి నేతలకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు కవిత. ఈ దీక్షకు మొత్తం 18 పార్టీలు సంఘీభావం ప్రకటించాయి. కవిత దీక్షలో ఆప్ నేతలు సంజయ్ సింగ్, చిత్ర సర్వార, నరేష్ గుజ్రాల్ (అకాలీదళ్) శివసేన ప్రతినిధులు, అంజుమ్ జావేద్ మిర్జా (పీడీపీ), షమీ ఫిర్దౌజ్ (నేషనల్ కాన్ఫరెన్స్), సుస్మితా దేవ్ (టీఎంసీ), కేసీ త్యాగి (జేడీయూ), సీమా



మాలిక్ (ఎన్‌సీపీ), కే.నారాయణ (సీపీఐ), సీతారాం ఏచూరి (సీపీఎం), పూజ శుక్లా (ఎస్‌పీ), శ్యామ్ రాజక్ (ఆర్ఎల్‌డీ), కపిల్ సిబల్, ప్రశాంత్ భూషణ్ సహా పలు విపక్ష పార్టీల నేతలు, ప్రతినిధులు పాల్గొన్నారు.o

# వైభవంగా శివపార్వతుల కళ్యాణం

**వేములవాడ,మార్చి10(ప్రజామంటలు):** పెద్దసంఖ్యలో తరలివచ్చిన అశేష భక్తజనం.. శివ పార్వతుల శివనామస్మరణ, వేదమంత్రోచ్చా రణలు, మంగళ వాయిద్యాల నడుమ శుక్రవారం ఆదిదంపతుల కల్యాణం




నేత్రపర్వంగా జరిగింది. రాజన్న ఆలయ అద్దాల మండపంలో అలంకరించిన పెళ్లి వేదికపై శివపార్వతులు పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో దర్శనమిచ్చారు. తీర్థరాజపూజతో ఈ కల్యాణతంతు ప్రారంభమైంది. ఆలయ అర్చకులు ధ్వజారోహణం, వృషభేశ్వరుడికి కల్యాణం జరిపించిన అనంతరం శూలానికి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఉదయం అభిజిత్ లగ్న సుముహూర్తాన ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమా శంకర్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు నమిలకొండ ఉమేశ్‌శర్మ ,ఈశ్వరగారి సురేశ్, ఉపప్రధానా చార్యులు చంద్రగిరి శరత్, నమిలకొండ రాజేశ్వరశర్మ, గోపన్నగారి గణెళిశ్, ఒజ్జల ఆదిత్య, ఆస్థాన వేదపండితులు, అర్చక బృందం వివాహ ఘట్టాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయం తరఫున ఈవో కృష్ణప్రసాద్ దంపతులు, వేములవాడ మున్సిపల్ తరఫున చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్లు ఆదిదంపతులకు పట్టువస్త్రాలు సమర్పించారు. గోపన్నగారి వసంత్–సరిత దంపతులు కన్యాదాతగా వ్యవహరించారు. సుమారు 50 వేల మందికిపైగా భక్తులు శివపార్వతులు తరలివచ్చి ఆది దంపతుల కల్యాణాన్ని కనులారా వీక్షించి తరించారు. కల్యాణం జరుగుతున్నంతసేపు శివ పార్వతులు ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకుంటూ వారి భక్తిని చాటుకున్నారు. పరస్పరం జిలుకర బెల్లాన్ని ఉంచుకుని దేవుడికి సమర్పితులయ్యారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా అష్టావధాని తిగుళ్ళ శ్రీహరిశర్మ వ్యవహరించారు.

### ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో

# సిసోడియా సూత్రధారి

**కస్టడీ కోరుతూ ..కోర్టుకు తెలిపిన ఇడి**

**న్యూఢిల్లీ,మార్చి10(ప్రజామంటలు):** ఢిల్లీ లిక్కర్ స్కామ్ సిసోడియానే ప్రధాన సూత్రధారినని ఈడీ కోర్టుకు తెలిపింది. ఈ కేసులో ఆయన్ను విచారించాల్సి ఉందని తెలిపింది. ఇందుకోసం 10 రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరింది. ఈడీ వాదనను సిసోడియా లాయర్ ఖండించారు. సిసోడియా ఇంట్లో గతంలో తనిఖిలు చేస్తే ఏమీ దొరకలేదని చెప్పారు. సిసోడియా స్కామ్ లో ఉన్నట్టుగా ఏ ఒక్క ఆధారం లేదని వాదించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో అరెస్ట్ అయిన మనీష్ సిసోడియా బెయిల్ ఫిటిషన్ పై రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. బెయిల్ పిటిషన్



పై మార్చి 21న విచారిస్తామని కోర్టు ప్రకటించింది. మార్చి 21 వరకు సిసోడియా జ్యుడీషియల్ కస్టడీ పొడిగిస్తున్నట్లు రౌస్ అవెన్యూ కోర్టు తెలిపింది. మరోవైపు 10రోజుల కస్టడీకి అప్పగించాలన్న ఈడీ ఫిటిషన్ ను కోర్టు రిజర్వ్ చేసింది. దీనిపై మార్చి 21న నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. ఇక సీబీఐ ఆరెస్ట్ పై బెయిల్ ఇచ్చే టైమ్ లో కావాలనే ఈడీ ఆరెస్ట్ చేసిందని ఆయన కోర్టుకు తెలిపారు. సిసోడియా తరుపున విజయ్ నాయర్ అన్ని తానై వ్యవహారించాడని ఈడీ కోర్టుకు తెలిపింది. విజయ్ నాయర్, సిసోడియా, కవితతో పాటు పలువురు ఈ కుట్రలో భాగం అయినట్లు ఈడీ తరుపు లాయర్ కోర్టులో వాదించారు.



# కవిత ఓ మంచి అడుగు వేశారు

**మహిళా బిల్లుకు సంపూర్ణమద్దతు**

**పోరాటంలో పాల్గొంటాం: సీతారాం ఏచూరి**

**న్యూఢిల్లీ,మార్చి10(ప్రజామంటలు):** మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందే వరకు వామపక్ష పార్టీల మద్దతు ఉంటుందని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. మహిళా రిజర్వేషన్ కోసం చేసే పోరాటంలో పాల్గొంటామని ప్రకటించారు. మహిళలకు భాగస్వామ్యం లేనంత వరకు సమాజం ముందుకు పోదని చెప్పారు. ఎన్నో అడ్డంకుల తర్వాత మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది, కానీ లోక్‌సభ ఆమోదముద్ర వేయలేదని చెప్పారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని సీతారాం ఏచూరి డిమాండ్ చేశారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్‌లు అమలు చేయాలనే డిమాండ్‌తో భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేపట్టారు. దీక్షకు హాజరైన సీపీఎం నేత సీతారాం ఏచూరి.. కవితకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కవిత ఒక మంచి అడుగు వేశారని చెప్పారు. ఎన్నో అడ్డంకుల తర్వాత మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది, కానీ లోక్‌సభ ఆమోదముద్ర వేయలేదని చెప్పారు. పార్లమెంట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. గతంలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు మోదీ కూడా మద్దతు తెలిపారని గుర్తుచేశారు. ఆయన ప్రధానమంత్రి అయి తొమ్మిదేండ్లు పూర్తయినా ఇప్పటివరకు లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టలేదని విమర్శించారు. ప్రస్తుత పార్లమెంట్ బ్జడెట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకురావాలని పట్టుబడతామని చెప్పారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నదని, 1996లో నాటి ప్రధాని దేవేగౌడ హయాంలో బిల్లు పెట్టినా ఇంకా చట్టం కాలేదని చెప్పారు. ప్రస్తుతం పార్లమెంటులో బీజేపీ ప్రభుత్వానికి సంపూర్ణ మెజారిటీ ఉందని చెప్పారు. అందువల్ల బిల్లు పెడితే అన్ని పార్టీలు మద్దతు ఇస్తాయన్నారు. మహిళాబిల్లు ఓ చారిత్రక అవసరమని, సాధించి తీరాలని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ సాధించే వరకూ విశ్రమించేది లేదని వెల్లడించారు.

# నేడు ఇడి విచారణకు కవిత

**ట్విస్ట్ ఇచ్చిన రామచంద్ర పిళ్లై**

**తన వాంజ్ఞూలం వెనక్కి తీసుకుంటానని పిటిషన్**

**న్యూఢిల్లీ,మార్చి10(ప్రజామంటలు):** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. శనివారం ఎమ్మెల్సీ కవిత విచారణ జరగాల్సి ఉండగా..అరుణ్ రామచంద్ర పిళ్ళై ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఇప్పటికే అరుణ్ రామచంద్ర పిళ్ళై అరెస్ట్ అయ్యారు. ఆయన ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కి



ఇచ్చిన వాంగ్మూలాన్ని ఉపసంహరించుకోవడానికి అవకాశం ఇవ్వాలని కోరుతూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో దరఖాస్తు చేశారు. పిళ్ళై దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు.. ఈడీకి నోటీసులు పంపించింది. దీంతో రామచంద్ర పిళ్ళై వాంగ్మూలం ఆధారంగానే కవితను విచారించేందుకు ఈడీ సిద్ధమవుతోంది. నిజానికి 9వ తేదీనే ఆమెను విచారించాల్సి ఉంది. అయితే ఆమె ముందుగానే ఖరారైన షెడ్యూల్ కారణంగా విచారణకు హాజరు కాలేకపోతున్నానని.. 11న విచారణకు హాజరవుతానని ఈడీకి తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అరుణ్ రామచంద్ర పిళ్ళై ట్విస్ట్ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే పిళ్ళై తన వాంగ్మూలంలో తను కవిత బినామీనని చెప్పారు. అలాగే ఆమె చెప్పినందునే తన ఖాతాలోకి రూ.32 కోట్లు వచ్చాయని ఈడీకి తెలిపారు. అలాగే ఒక కోటి రూపాయలు సైతం ఆయన సొంత అకౌంట్‌లో పడ్డాయని తెలిపారు.

# కౌలు రైతులను పట్టించుకోని ప్రభుత్వం

**ధరణి సదస్సులో కాంగ్రెస్ నేత జైరామ్ విమర్శలు**

**పెద్దపల్లి,మార్చి10(ప్రజామంటలు):** తెలంగాణలో 15 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు ..వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందడం లేదని కాంగ్రెస్ నేత, ఏఐసీసీ కార్యదర్శి జైరాం రమేష్ ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా సుల్తాన్ పూర్ గ్రామంలో జరిగిన ధరణి అదాలత్ లో కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. రాబోయే రోజుల్లో మీ భూమి..మీ హక్కు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలో ధరణిలో 60 లక్షల మంది పేర్లు ఉంటే దాదాపు 20 లక్షల ఖాతాల్లో సమస్యలు ఉన్నాయని తెలిపారు. ధరణి పోర్టల్ ఉద్దేశం ఒకరి ఫోటో ఒకరికి పెట్టడం కాదు..ఎవరి భూములకు వారి హక్కులు కల్పించాలని జైరాం రమేష్ వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక



రెండేళ్లలో భూముల సర్వే చేయిస్తామని జైరాం రమేష్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో భూములకు సంబంధించి 125 చట్టాలు..30 వేల జీఓలు ఉన్నాయి..కానీ మేము ఒకే చట్టం తీసుకొస్తామన్నారు. 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం భూయజమాని అనుమతి లేకుండా ఎట్టి పరిస్థితిలో సేకరించవద్దని చట్టం తీసుకొచ్చామని గుర్తు చేశారు. బలవంతంగా భూసేకరణ పూర్తిగా నిషేధిండమే కాకుండా చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుందని పేర్కొన్నారు.

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి

**ఎల్కతుర్తి మార్చి 10 (ప్రజామంటలు):** భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్కతుర్తి మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు మరిపెల్లి తిరుమల అధ్యక్షతన సావిత్రిబాయి పూలే 126 వ వర్ధంతి ఘనంగా జరిగినాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ మండల



కార్యదర్శి ఊట్కూరి రాములు మాట్లాడుతూ మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయులుగా మహిళా లోకానికి అనేక సేవలందించిన మహిళలను చైతన్యవంత పరిచి చదువుల తల్లిగా పేరుగాంచిన సావిత్రిబాయి పూలే వర్ధంతి జరపడం చాలా గర్వకారంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్రి శ్రీనివాసు ఎల్కతుర్తి మహిళా మండలి ప్రధాన కార్యదర్శి గడ్డం లలిత, మైసా మాధవి, ఆరెపల్లి లక్ష్మి, గడ్డం లావణ్య, మంచాల గీత, మేకల సుజాత, సాతురి భాగ్య, తాళ్లపల్లి రేవతి, దాట్ల లలిత, బైరి మల్ల దేవేంద్ర, తండా మొండయ్య, వేముల కుమారస్వామి, తాళ్లపల్లి సురేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సర్పంచ్‌పై ఎమ్మెల్యే రాజయ్య వైఖరి సరికాదు

**జనగామ మార్చి10 (ప్రజామంటలు):** గ్రామపంచాయతీ మహిళా దళిత సర్పంచ్ కుర్చపల్లి నవ్య పై డా. తాటికొండ రాజయ్య వైఖరి సరికాదని జనగామ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిరా అన్నారు. ఎమ్మెల్యే గత కొంతకాలంగా వేధింపులకు గురి చేస్తున్నారని మీడియాతో నవ్య తన ఆవేదనను వ్యక్తం చేయడం చాలా బాధకరమని అన్నారు. మహిళ పట్ల ఎమ్మెల్యే వైఖరి సరికాదని, వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజయ్య రాజీనామా చేయాలని లేనిపక్షంలో నియోజకవర్గంలో ఎక్కడ తిరిగినా మహిళలం అందరం ఒక్కటై తగిన బుద్ధి చెప్తామని అన్నారు.



ఈ విషయాన్ని సుమోటో గా విచారణ జరిపి గౌరవ ప్రదమైన పదవిలో ఉంటూ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఎమ్మెల్యే పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జలపతి రెడ్డి కుటుంబానికి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పరామర్శ

**జగిత్యాల మార్చి 10 (ప్రజామంటలు ):** జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన జలపతి రెడ్డి తన ఇద్దరు కూతుర్లతో సహా ఆత్మహత్య చేసుకున్న ఆ కుటుంబాన్ని శుక్రవారం ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి తో కలిసి టీపీసీసీ



అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి పరామర్శించారు. గత నెల రోజుల క్రితం ఇద్దరు కూతుర్లతో సహా ఆత్మహత్య చేసుకున్న రైతు జలపతి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మృతుడి భార్యకు ఆర్థిక సాయం అందించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జలపతి రెడ్డి భార్య, పెద్ద కూతురు తో రేవంత్ రెడ్డి మాట్లాడి ఓదార్చారు. టీపీసీసీ వెంట ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు దేవేందర్ రెడ్డి, గిరి నాగభూషణం, గాజంగి నందయ్య, జున్ను రాజేందర్, గౌతమ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సలీమ్, గంగారెడ్డి,మహిపాల్ తదితరులు ఉన్నారు.

## మహిళా సాధికారత సాధస్తేనే సమాజం అభివృద్ధి వైపు వెళ్తుంది

**సీనియర్ సివిల్ జడ్జి బి. సుజయ్**

**హుజూరాబాద్ మార్చి 10 (ప్రజామంటలు):** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కరీంనగర్ – జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో ఒక రోజు మహిళా సాధికారత శిక్షణ మరియు అవగహన సదస్సు కార్యక్రమం హుజురాబాద్ ఎంపిడిఓ ఆఫీసులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవ అధికార




సంస్థ కరీంనగర్ సీనియర్ సివిల్ జడ్జి బి. సుజయ్ పాల్గొని మాట్లాడుతూ... మహిళలకు ఉన్న చట్టాలు, అవకాశలపై అవగాహన కల్పిస్తూ, మహిళలకు ఉచిత న్యాయ సేవ సహాయం అందిస్తాం అని, మహిళలు దైర్యంగా ఉండాలని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో న్యాయ సేవ ప్యానల్ న్యాయవాదులు తిరుమల మరియు మహేష్ పాల్గొని గృహ హింస చట్టం, వివాహ చట్టం, వరకట్నం చట్టం మరియు పని ప్రదేశం లో వేధింపుల నివారణ చట్టం పై శిక్షణ ఇచ్చారు. చైల్డ్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్ పిల్లలపై లైంగిక నేరల నిరోధక చట్టం 2012, బాల్య వివాహ నిరోధక చట్టం 2006 పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయలక్ష్మి, సీడీపీఓ భాగ్యలక్ష్మి, ఇంచార్జి డీసీపీవో శాంత తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా లలితమాత అమ్మవారి ప్రతిష్టాపన

- లలితమాతనామ స్మరణతో మారుమోగిన ఆలయం
- మహాపూర్ణహుతితో ముగిసిన కార్యక్రమాలు
- వేలాది భక్తులతో కిక్కిరిసిన ఆలయం

**జగిత్యాల మార్చి 10 (ప్రజామంటలు):** శ్రీ లలితమాత అమ్మవారు వేదమాంత్రోచ్చరణల మధ్య పొలాసలో నిర్మించిన ఆలయంలో కొలువుదీరారు. ఐదు రోజులపాటు పలు రకాల అభిషేకాలు, భజనలు, ప్రత్యేక పూజలు అందుకున్న శ్రీచక్ర సహిత లలితమాత అమ్మవారినీ ప్రముఖ జ్యోతి, వాస్తు శాస్త్ర పండితులు నంబీ వేణుగోపాల చార్య కౌశిక పర్యవేక్షణలో వేద పండితులు తిగుళ్ల విష శర్మ ఆధ్వర్యంలో రుత్వికులు వేద మంత్రోచ్చారణలమద్య శాస్త్రోక్తంగా, భక్తుల కోలాహలం మద్య ఆలయ ఫౌండరీ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప నాయకత్వంలో అంగరంగ వైభవంగా శుక్రవారం ప్రతిష్టించారు. జగిత్యాల మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితమాత ఆలయంలో చివరిరోజు శుక్రవారం పంచకుండాత్మక హెూమం రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహాపూర్ణహుతి కార్యక్రమాన్ని విషు శర్మ, రుత్వికులు ఘనంగా నిర్వహించడంతో కార్యక్రమాలు ముగిశాయి. మహిళలచే శ్రీ లలితా సహస్ర పారాయణం, ట్రస్టీలచే పంచకుండాత్మక హెూమం నిర్వహించారు. ఆలయంలో 108 శ్రీ చక్రాలను ప్రతిష్టించిన రుత్వికులు ట్రస్టీలు, మహిళలచే కుంకుమ అర్చనలు గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మొదటిసారిగా లలితమాత అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాదిమంది భక్తులు, మహిళలు తరలిరావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారిని దర్శించుకోవడానికి మహిళలు, భక్తులు పోటీపడి దర్శించుకున్నారు. ఆరు రోజుల పాటు జరిగిన ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమాల్లో డాక్టర్ యాంసాని ప్రదీప్–స్వాతి దంపతులు భక్తులకు అన్నదానం చేయగా వారికి ట్రస్టీ సభ్యులు అభినందనలు తెలిపారు. సుహాసినిలు లలితా మాతను వేడుకుంటూ భజనలు, పూజలు నిర్వహించగా ఆప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. 108 శ్రీచక్ర సహిత లలితమాత ఫౌండరీ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య లను ఈ కార్యక్రమంలో గిరి నాగభూషణం, ఊటూరి శ్రీనాథ్, పాంపట్టి రవీందర్, తవుటు రామచంద్రం, పూటూరి



భద్రీనాథ్, జిల్లా గంగాధర్, పాంపట్టి నాగేందర్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, గంప రాము, పల్లెర్ల కిషన్, దశరథ రెడ్డి, గుండేటి రాజూ, తిరుపతి, శంకరయ్య, లక్ష్మీనారాయణ, మార రాజేశం, సత్తయ్య, మహేందర్, కాలగిరి బాపురెడ్డి, బూస గంగారాం, పెద్ది అశ్విని, ఊటూరి కళ్యాణి, వుటూరి అర్చన, పాంపట్టి సులోచన, సూర రజిత, గంప పద్మ, రంగ ప్రసన్న, ఉజగిరి జమున, బొడ్డు వనిత, జ్యోతి, శ్రీలత మహిళలు, భక్తులు పాల్గొన్నారు. ఆరు రోజుల పాటు జగిత్యాల సత్యసాయిసేవా సంఘం సభ్యులైన బట్టు రాజేందర్, ఆనంద్, మ్యాన శారద, మేడి సులోచన, జిల్లా లక్ష్మీ, బద్రి లక్ష్మీ, రమ, విజయ, సత్యమ్మ, తదితరులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## మహిళలు ఏ ఇతర కారణాల వల్ల కూడా అన్యాయానికి గురి కాకూడదు

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కృష్ణమూర్తి

**హన్మకొండ మార్చి 10 (ప్రజామంటలు):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ మరియు హనుమకొండ సంయుక్తంగా ఆశ వర్కర్లకు, అంగన్వాడి టీచర్లకు, సఖి, వన్ స్టాప్ సెంటర్, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ మరియు ఇతర ఎన్జీవోలకు మహిళా సాధికారత అంశంపై శిక్షణా కార్యక్రమమును నిర్వహించారు. హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. కృష్ణమూర్తి, వరంగల్ జిల్లా ఇంఛార్జి ప్రధాన న్యాయమూర్తి వై. సత్యేంద్ర ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రధాన న్యాయమూర్తి కృష్ణమూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం చట్టం దృష్టిలో అందరూ సమానమేనన్నారు. ఆర్థిక బలహీనత, సాంఘిక పరమైన, సంస్కృతి పరమైన, ఏ ఇతర కారణాల వల్ల కూడా మహిళలు అన్యాయానికి గురి కాకూడదనే ఉద్దేశంతోనే న్యాయ సేవాధికార సంస్థలు మహిళలను ఉద్దేశించి, న్యాయ విజ్ఞాన సదస్సులు జిల్లా మరియు గ్రామీణ ప్రాంతాలలో కూడా అనేక కార్యక్రమాలు చేపట్టి, మహిళలకు సంబంధించిన చట్టాలను వివరిస్తూ.... న్యాయం జరిగేలా అవసరమైన న్యాయ సేవలను అందజేస్తున్నాయన్నారు. న్యాయమూర్తి సత్యేంద్ర మాట్లాడుతూ.... "జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఉద్దేశాలలో స్త్రీకి సమాన హక్కులు కల్పించడం కూడా ఒక ముఖ్య ఉద్దేశం. న్యాయ సేవాధికార సంస్థలు మహిళలకు, వృద్ధులకు, పిల్లలకు న్యాయపరంగా సహాయపడటానికి ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటాయన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో రాజ్యాంగ




పరంగా అందిన మహిళల హక్కులు, క్రిమినల్, లేబర్ లా విషయాలు, డొమెస్టిక్ వయోలెన్స్ యాక్ట్ 2005, యాసిడ్ అటాక్, డౌరీ డెత్స్, సెక్స్ వల్ హరాస్మెంట్ ఎట్ వర్క్ ప్లేస్ 2013, మెటర్నిటీ బెనిఫిట్స్, మెటర్నిటీ రైట్స్, సమాన పనికి సమాన వేతనం (ఈక్వల్ పే ఫర్ ఈక్వల్ వర్క్), డౌరీ ప్రొహిబిషన్ ఆక్ట్ మొదలైన మహిళా చట్టాలు, ఇతర చట్టాలు, విషయాలను గురించి విపులంగా విశదీకరించారు.

## లక్ష్యసాధనకు అహర్నిశలు కృషి

- ఎంపీపీ నక్క శంకరయ్య

**గొల్లపల్లి మార్చి 10 (ప్రజామంటలు):** విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యసాధనకు అహర్నిశలు కృషి చేయాలని



గొల్లపెల్లి మండల పరిషత్ అధ్యక్షులు నక్క శంకరయ్య విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రుల ఆశయ సాధనకు ప్రతి విద్యార్థి అకుంఠిత దీక్షతో ముందుకు సాగాలని అన్నారు. శుక్రవారం గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా సాంస్కృతిక వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నో ఆశలతో తల్లిదండ్రులు అనేక కష్టాలు పడుతూ తమ విద్యార్థులను ఉన్నత చదువులు చదివించడానికి కృషి చేస్తున్నారని వారి కష్టాన్ని వృధా పోనీయకుండా ప్రతి విద్యార్థి రాణించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్య అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఆవుల సత్యం, సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి, భీమ్రాజు పల్లి సర్పంచ్ సత్యనారాయణ, రంగధాముని‌పల్లి ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, కళాశాల లెక్చరర్లు రేమిడి మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి , వెంకటకృష్ణారెడ్డి, తిరుపతి, బాలరాజు, రాజకుమార్ శ్రీనివాస్, నాగలక్ష్మి, రాంప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం క్రీడా దినోత్సవం





సందర్భంగా నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. అలరించిన ఆటపాట, సాంస్కృత క్రీడా సాంస్కృతిక దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, సాంస్కృతిక కార్యక్రమాలతో హెూరెత్తించారు.

## స్వయం పరిపాలన దినోత్సవం

**వేలేరు మార్చి 10 (ప్రజామంటలు):** వేలేరు మండలంలోని జెడ్పిహెచెస్ ఎర్రబెల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఏ. మాధవి ఆధ్వర్యంలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేణశ్రీజ ప్రధానోపాధ్యాయురాలుగా వ్యవహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేల పాఠశాల ప్రాంతమంతా కొత్త వన్నెలు సంతరించుకొని పాఠశాల ప్రాంగణమంతా కళకళలాడింది. నిత్యం విద్యా బోధన తో ఉపాధ్యాయులు, పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులు నేడు విద్యార్థులు తోటి విద్యార్థులకు విద్యను బోధించడం తో ఆనందించారు. పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో సంబంధిత అంశాలపై విద్యా బోధన తోటి విద్యార్థులకు బోధిస్తూ సంతోషించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ. ఇంత గొప్ప అవకాశం కల్పించినటువంటి మా ప్రధానోపా



ధ్యాయురాలుకు ఉపాధ్యాయులందరికీ శిరసు వంచి పాదాభివందనాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో విద్యార్థులకి కనీస మౌలిక వసతులు కల్పించాలి

**జనగామ మార్చి 10 (ప్రజామంటలు):** జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శివ ఆధ్వర్యంలో ఎన్.ఎస్.యు.ఐ. సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.యు.ఐ. జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్




మాట్లాడుతూ.... కళాశాలలో పిల్లలు పడుతున్న ఇబ్బందులు ఎవరు పట్టించుకోకపోవడం లేదన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సాక్ష్యత్తు జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీనివాస్ అవడం గమనార్హం. ఆయన జిల్లా హెడ్ అయ్యి ఉండి ఆయన పని చేస్తున్న కళాశాలలో ఉన్న పిల్లలకి కనీస మౌలిక వసతులు లేకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థులకు కనీసం బాత్రూమ్స్ లేక బాయ్స్ చెట్ల కింద ఉపయోగించుకుంటున్నారన్నారు. అమ్మాయిలు ఉంటే ఒక్కటే వాష్రూమ్ ఉండడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కనీసం తాగడానికి నీరు అందుబాటులో లేదన్నారు. ఈ కార్యక్రమంలో గోపి, శ్రీకాంత్, రవి తేజ, సాయి, రవి కుమార్, అజయ్, సంపత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి బిజెపి అభ్యర్థి నగరూరు రాఘవేంద్రకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

**గుంతకల్లు మార్చి 10 (ప్రజామంటలు):** పట్టణంలో పశ్చిమ రాయలసీమ పట్టబద్రుల శాసనమండలి బిజెపి అభ్యర్థి గా పోటీ చేస్తున్న నగరూరు రాఘవేంద్రకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ గుంతకల్లు పట్టణం... కసాపురం రోడ్డు 17వ వార్డు మరియు తిలక్ నగర్ నందు ఉద్యోగస్తులైన ఓటర్లను కలిసి బిజెపి చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి అలాగే మోడీ చేసిన కేంద్ర సంక్షేమ పథకాల గురించి వారికి వివరించి బిజెపి అభ్యర్థికి మొదటి ప్రాధాన్య ఓటు వేయవలసిందిగా కోరుతూఅభ్యర్థి తరపున ప్రచారం చేయడం జరిగింది. ఈ




కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిమి రామాంజనేయులు, బిజెపి మహిళా మోర్చా సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ వనగొంది విజయలక్ష్మి, బిల్డింగ్ సెల్ జిల్లా కన్వీనర్ గుర్రం సూర్యనారాయణ బిజెపి కార్యకర్త సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## జేఎస్ఆర్ చలివేంద్రం ప్రారంభం

**ఎల్కతుర్తి మార్చి 10 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని బస్టాండ్ కూడలి వద్ద చలివేంద్రం ప్రారంభించిన జన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి ఎల్కతుర్తి బస్టాండ్ కూడలిలో ప్రజల దాహం తీర్చడానికి పెద్ద మనసుతో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా భారతీయ జనతాపార్టీ అధ్యక్షురాలు రావు పద్మక్క హుస్నాబాద్ నియోజకవర్గ



కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ చాడా శ్రీనివాస్, హాజరు అయినారు. మండలం లోని భారతీయ జనతపార్టీ నాయకులు అందరూ హాజరై చలివేంద్రం ప్రారంభించడం జరిగినది.

## రీజినల్ సైన్స్ సెంటర్‌లో ముగిసిన సైన్స్ టాలెంట్ హంట్

**హన్మకొండ మార్చి 10 ( ప్రజామంటలు):** జిల్లాలో వరంగల్ జిల్లా విద్యా శాఖ మరియు ప్రాంతీయ సైన్స్ కేంద్రం–వరంగల్ వారు సంయుక్తంగా నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకల వారోత్సవాలలో భాగంగా .. జిల్లాలోని పాఠశాల విద్యార్థులలో కోసం నిర్వహించిన సైన్స్ టాలెంట్ హంట్ ఘనంగా





ముగిసింది. జిల్లా వ్యాప్తంగా 1300 మంది విద్యార్థులకి పైగా పాల్గొన్న ఈ కార్యక్రమం లో ఆన్లైన్ టెస్ట్, పేపర్ పెన్ టెస్ట్, ప్రయోగ కౌశలాల పరీక్ష, ఆశు ఉపన్యాసం లాంటి వివిధ స్థాయిలలో ఫిల్టరింగ్ జరిగింది. జిల్లా విద్యాధికారి వాసంతి, జిల్లా సైన్స్ అధికారి డా. శ్రీనివాస్.. నిలిచిన విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రం తో పాటు నగదు పురస్కారాలు అందజేశారు. జిల్లా స్థాయి సైన్సు టాలెంట్ గా ప్రథమ స్థానంలో డి. సిరి, ద్వితీయ స్థానంలో సీహెచ్ కార్తిక్, తృతీయ స్థానంలో టీ. మణి సాయి మురళి నిలిచారు. సైన్స్ సెంటర్ ఇంఛార్జి డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ.... ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా చిట్ట చివరి గ్రామంలో ఉన్న పాఠశాలలకు సైతం సైన్స్ సెంటర్ సేవలు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటాయని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రిసోర్స్ పర్సన్ శ్యామ్ సుందర్ రెడ్డి గారు పలు రకాల ప్రయోగాలను చేసి విద్యార్థులకు ఆసక్తిని కలిగించారు. పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి లయన్స్ క్లబ్ తరపున రీజినల్ –కో–ఆర్డినేటర్ రాంగోపాల్ రెడ్డి స్కూల్ బ్యాగ్స్, రైటింగ్ ప్యాడ్స్ అందజేశారు.

# చేతి వ్రాతే మాస్టారు గడ్డం శ్రీధర్ చేతి వృత్తి

**జగిత్యాల మార్చి 10 (ప్రజా మంటలు) :** నాటి పురాతన కాలం నుండి నేటి ఆధునిక యుగం వరకూ 'చేతి రాత' ఎంతో ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది. ఆదిమకాలం నుండి నేటి హైటెక్ కాలం దాకా ప్రపంచ చరిత్రకు మూలాధారం అక్షరాలే. రాళ్లపైన ఉలితో అక్షరాలు చెక్కిన 'రాతి' యుగం నుండి పేపరుపై పెన్నుతో పొందికగా ముత్యాల్లాంటి అక్షరాలు రాస్తున్న ఈ నాటి 'రాత' కాలం దాకా చేతి రాత ప్రక్రియ ఎంతో పరిణామం చెందుతూ వచ్చింది. చేతిరాతను బట్టి వ్యక్తి వ్యక్తిత్వాన్ని గుర్తించడమేగాక వారి గుణగణాలనూ అంచనా వేయొచ్చంటున్నారు గ్రాఫాలజిస్టులు. ఇక అన్ని పరీక్షలు, ఇంటర్వ్యూల్లోనూ అక్షరాలు అందంగా రాస్తే విజయం తప్పక వరిస్తుంది. విద్యార్థి దశ నుండి కూడా వ్యక్తి తనలోని భావాలు బయట పెట్టేందుకు ఉన్న ఏకైక సాధనం చేతి రాత. ఇలాంటి గొప్ప విషయాన్ని జీవన వృత్తి గా ఎంచుకున్న గడ్డం శ్రీదర్ సార్ తను సాధారణ ఎత్తు అయినా అసాధారణ ఎత్తుగా అతని కళను నిలబెడుతున్నాడు. జిల్లా లోనే కాదు రాష్ట్ర స్థాయిలో ఎన్నో విద్యాసంస్థలలో వందల కొద్ది విద్యార్థులకు అలాగే ఔత్సాహికులకు వారి తల రాతను మార్చుకునే చేతి రాతను గొప్పగా శిక్షణ ఇస్తూ గొప్ప స్ఫూర్తిని



నింపుతున్నారు. ఎంత చదివాము అన్నది మాత్రమే కాదు ఏ విధంగా రాశామన్నది కూడా ముఖ్యం అని ఎప్పుడూ అంటారు గడ్డం శ్రీదర్. వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వారి చేతి రాతను మార్చుకోవచ్చు ఆసక్తి కలవారు 9908553865 మొబైల్ నంబర్ ను సంప్రదించగలరు.



## జాగృతి యూత్ జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**మల్లాపూర్ మార్చి 10 (ప్రజామంటలు):** తెలంగాణ జాగృతి యూత్ జిల్లా అధ్యక్షుడు గనవేణి మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి



శాలువాతో సత్కరించి ఫొటో జ్ఞాపికను అందించి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. జాగృతి నాయకులు మాట్ల విజయ్, మారం పల్లి దీపక్, బొల్లారపు మధు, గెల్లె రవి, దూరిశెట్టి ప్రకాష్, ఎండీ అష్రఫ్, భయ్యని అనిల్, ఈరవేణి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గల్లీలో అయినా ఢిల్లీలో అయినా మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ తప్పనిసరి.

**- బిఆర్ఎస్ నాయకుడు బోగోజీ ముఖేష్ ఖన్నా.**

**ఢిల్లీ మార్చి 10 (ప్రజా మంటలు) :** మహిళల రిజర్వేషన్ కోసం ఢిల్లీలో దీక్ష చేస్తున్న తెలంగాణ బతుకమ్మ కల్వకుంట్ల కవిత కు మద్దతుగా దేశంలోని వివిధ ప్రాంతాల నాయకులు, కార్యకర్తలు మద్దతుగా పాల్గొనడం జరిగింది. ఈ దీక్ష లో




జగిత్యాల బి.ఆర్.ఎస్ నాయకుడు బోగోజీ ముఖేష్ ఖన్నా కూడా పాల్గొని కేంద్ర ప్రభుత్వం వలన మహిళలపై జరుగుతున్న అన్యాయాన్ని, వివక్షను మార్గదర్శి కవిత ప్రసంగం ద్వారా విని చలించి పోయి గల్లీ లో అయినా ఢిల్లీ లో అయినా మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ తప్పనిసరి అంటూ దేశ మహిళలందరికీ తన మద్దతు తెలియజేశాడు. ఈ మహిళల రిజర్వేషన్ దీక్షకు ముందుగా ఇటీవల వినూత్నంగా కల్వకుంట్ల కవిత కు పోస్ట్ కార్డ్ ద్వారా తన మద్దతును తెలియజేశాడు ముఖేష్ ఖన్నా

## బృహద్ శిలా యుగం నాటి మట్టి పైపులు

### చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి

**జనగామ మార్చి10 (ప్రజామంటలు):** పురావస్తు వస్తు సంపదను పోగు చేసుకోవడంలో అలసత్వం కారణంగా తెలంగాణ చరిత్రకు పెద్ద లోపంగా పరిణమించింది. చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి నారాయణ గిరి గ్రామాన్ని సందర్శించి బృహద్ శిలా యుగం నాటి మట్టి పైపులను గుర్తించారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామంలోని



నారాయణగిరి చెరువు వద్ద పాటి మీద అని పిలిచే ప్రాంతం ఉంది. ఇక్కడి మదేలయ్య గుడి ముందు చరిత్ర పూర్వ యుగం నాటి మట్టితో చేసిన గొట్టాలు లేద పైపులు బయటపడ్డాయి. పొలం పారించడానికి కరెంట్ మోటార్ పెట్టినప్పుడు నీటి ప్రవాహం తాకిడికి భూమి లోపలి మట్టి పైపుల ముక్కలు బయట పడ్డాయి. ఇవి ఎరుపు రంగులో ఉండి,రెండు ఇంచుల రంధ్రము కలిగి ఉన్నాయి. ఈ మట్టి పైపులు లోహం మరిగించడానికి ఉపయోగించి ఉండవచ్చు. లేదా పొడవైన మెడ కలిగిన కూజా యొక్క ముక్కలు గాని ఐ ఉండవచ్చు. ఈ పాటి గడ్డ ప్రాంతమంతా వరి సాగు చేయడంతో మట్టి పైపులు నిరంతరం నానీ నానీ ఎక్కడికక్కడ పగిలి పోతున్నాయి. నారాయణగిరి గ్రామం బౌద్ధ స్తూపాలకు, జైన శిల్పాకు, గుహలు, జైన శాసనము, శైవ వైష్ణవ, వీరుల ఆలయాలకు, కాకతీయుల కోట గోడలకు ప్రసిద్ధి. సుమారుగా బిసిఇ 5వేల ఏళ్ల కిందటి ఆది మానవులు మొదలుకొని కాకతీయుల వరకు చరిత్ర పొడవునా ప్రత్యేకంగా చెప్పుకోదగిన ఆధారాలు ఉన్నాయి. పురావస్తు శాఖ ఈ ప్రాంతాన్ని సందర్శించి నారాయణ గిరిని పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని రత్నాకర్ రెడ్డి కోరారు.



**అమెరికా పర్యటన ముగించుకొని హైదరాబాద్ కు వచ్చిన మంత్రి కొప్పుల ఈశ్వర్ ను మినిస్టర్ క్వాటర్స్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వెంగలపూర్ మాజీ సర్పంచ్ అనిత కిషన్, కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఇనగంటి తిరుపతి**

## జిల్లా పోలీస్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

**జగిత్యాల మార్చి 10 (ప్రజా మంటలు) :** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని శు క్రవారం జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు ప్రారంభంచిదని, ఈ యొక్క కంటి వెలుగు కార్యక్ర మాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. రెండురోజుల పాటు నిర్వహించబడే ఈ కార్యక్రమములో పోలీసు సిబ్బందికి నిర్వహిస్తున్న కంటి పరీక్షల నిర్వహణ తీరుతెన్నులపై ఎస్పీ సంబంధిత అధికారులను, కంటి వైద్యులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... సర్వేంద్రియానం నయనం ప్రధానం అంటారు. మనకున్న అన్ని అవయవాల్లో కన్నా కళ్ళు అత్యంత ప్రాధాన్యతమైనవని అలాంటి కళ్ళకు ఏదైనా సమస్య వస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులకు చూపించుకోవాలని సూచించారు. ఈ యొక్క కంటి సమస్యలపై చాలామంది నిర్లక్ష్యంతో వ్యవహరిస్తారని ఈ సమస్యను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి సమాజంలోని ప్రజలకు కంటి సమస్యలు ఉండకూడదనే ఉద్దేశంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ముఖ్యంగా వాహనాలు నడిపే వారు, 40 సంవత్సరాల పైబడిన వారు తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల వ్యక్తిగత శ్రద్ధ అవసరమని ముఖ్యంగా కంటి సమస్యల పట్ల అశ్రద్ధ వహించవద్దని, ముఖ్యంగా సిబ్బంది, వారి కుటుంబాల్లో కంటి సమస్యలు బాధపడుతున్న కుటుంబ సభ్యులకు కంటి వెలుగు కార్యక్రమము ద్వారా పరీక్షలు నిర్వహించుకోవాలని ఎస్పీ సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ యొక్క కంటి వెలుగు కార్యక్రమానికి సహకరించిన జిల్లా కలెక్టర్ కు జిల్లా డిఎంహెచ్ఓ గారికి వారి వైద్యులకు పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో డీఎస్పీలు ప్రకాష్,





రవీంద్ర కుమార్, డిఎంహెచ్ఓ శ్రీధర్, కోఆర్డినేటర్ శ్రీనివాస్ , ఎస్బిఐ, డిసిఆర్బి,ఐటి కోర్ ఇన్స్పెక్టర్లు రాజశేకర్ రాజు, మల్లయ్య ,సరిలాల్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వామనమూర్తి, నవీన్ పాటు ఇతర పోలీస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలకు ఆత్మస్థైర్యం పెంచేందుకే ఆత్మరక్షణ విద్య

● **జిసిడిఓ గౌసియా బేగం**

**జనగామ మార్చి 10 (ప్రజామంటలు):** బాలికలకు ఆత్మస్థైర్యం పెరిగేందుకే కరాటే లాంటి ఆత్మరక్షణ విద్యలు జనగామ జిసిడిఓ గౌసియా బేగం అని అన్నారు. నెల రోజులపాటు ప్రభుత్వం ఝాన్సీ లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షణ్ పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం ముగింపు వేడుక జనగామ మండలంలోని చౌడారంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ రాణి, కరాటే మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిసిడిఓ గౌసియా బేగం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... బాలికలు నెలరోజుల పాటు తీసుకున్న కరాటే శిక్షణ ప్రతిరోజు ప్రాక్టీస్ చేయాలని, ఆత్మరక్షణ విద్యలో శిక్షణ పొందిన విద్యార్థినులు శరీర దృఢత్వంతో పాటు, ఆపద సమయాలలో తమను తాము రక్షించుకోవడంలో మెలుకువలు నేర్చుకోవడం జీవితంలో మనకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం ఎస్ఓ రాణి మాట్లాడుతూ.... సెల్ఫ్ డిఫెన్స్ తో మానసిక ఉల్లాసం, ఒత్తిడి నుండి ఉపశమనం కలగడమే కాకుండా ఆపద సమయాలలో తమను తాము రక్షించుకోవడానికి ఉపయోగపడుతుందని, ఈ శిక్షణ నెల రోజులు కాకుండా నిరంతరం కొనసాగించేందుకు ప్రభుత్వం సంకల్పించాలని అన్నారు. అనంతరం యాదాద్రి జిల్లాలో జరిగిన సౌత్ ఇండియా కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచి వివిధ విభాగాలలో బహుమతులు గెలుచుకున్న విద్యార్థినులకు మెడల్స్,



సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారు. ఈ సంధర్భంగా విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ ను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు రాధిక, హసీనాభీ, శ్రీలత, రజిత, మంజుల, స్రవంతి, అనూష పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డికి జగిత్యాల జిల్లా బి.సి సంక్షేమ సంఘ నాయకుల మెమోరాండం

**జగిత్యాల మార్చి 10 (ప్రజామంటలు):** ఈ సందర్భంగా బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ చట్టసభల్లో బి.సి. లకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. దేశ జనాభాలో 78 కోట్లకు పైగా అత్యధిక జనాభా కలిగిన అందులో 74% కలిగిన బి.సి లకు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాల్లో వెనుకబడి, నెట్టి వేయబడ్డారు. చట్టసభల్లో బి.సి లకు రిజర్వేషన్లు లేకపోవడం వలన బి.సి లకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. పార్లమెంటులో బి.సి బిల్లు ప్రవేశపెట్టి బి.సి లకు 50% రిజర్వేషన్లు కల్పించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో 42 లక్షల కోట్ల రూపాయల కేంద్ర బడ్జెట్లో బి.సి ల సంక్షేమానికి కేవలం 2000 కోట్లు మాత్రమే కేటాయించడం దారుణం అని అన్నారు. చట్టసభల్లో బి.సి ల ప్రాతినిధ్యం 14 శాతం దాటలేదు, కేంద్ర ప్రభుత్వం కేంద్ర మంత్రివర్గంలో, రాష్ట్ర మంత్రివర్గంలో లోక్ సభ, రాజ్యసభ, రాష్ట్ర అసెంబ్లీ కౌన్సిల్ లో 75 సంవత్సరాల నుండి బి.సి ల ప్రాతినిధ్యం 14% దాటలేదు. బి.సి లకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయం జరిగిందో, జరుగుతుందో తెలుస్తుంది. బి.సి లకు విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ ఉన్నది కానీ రాజకీయాలలో రిజర్వేషన్లు లేవు. కావున జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్లు 50 శాతం ఉండేలా పార్లమెంటులో బి.సి బిల్లు వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. 29 రాష్ట్రాల్లో 16 రాష్ట్రాల నుండి ఒక్క బి.సి ఎంపీ లేదు, బి.సి ల హక్కుల సాధనే లక్ష్యంగా రాజీలేని పోరాటం చేస్తామని, బి.సి లకు అన్ని రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. మరియు కాలేజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు వెంటనే విడుదల చేయించాలని డిమాండ్ చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రంలో గత 8 సంవత్సరాల నుండి బి.సి కార్పోరేషన్ ద్వారా బి.సి. యువతకు ఎలాంటి లోన్లు ఇవ్వకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలోని బి.సి యువకులు నిరాశకు గురి అవుతున్నారు. ఈ కార్యక్రమంలో బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ, బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, బి.సి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సీపతి రమేష్, బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, బి.సి. సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దీటి వెంకటేష్, బి.సి. సంక్షేమ సంఘం, రాయికల్ మండల అధ్యక్షుడు బండారి సాయిరాజ్ గౌడ్, రాయికల్ పట్టణ అధ్యక్షుడు సామల్ల సతీష్, మరియు బి.సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ఎన్.పీ.డీ.ఆర్.ఆర్. 3వ విడత సెషన్

**తెలంగాణ నుంచి హాజరైన మాజీ ఎన్.డీ.ఎమ్.ఏ. వైస్ ప్రెసిడెంట్ మర్రి**

**సికింద్రాబాద్ మార్చి 10 (ప్రజామంటలు):** ఢిల్లీలోని విజ్ఞాన భవన్ లో శు క్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా ప్రారంభమైన రెండు రోజుల నేషనల్ ప్లాట్ఫామ్ ఫర్ డిజాస్టర్ రిస్క్ రెడక్షన్( ఎన్.పీ.డీ .ఆర్.ఆర్) 3వ సమావేశానికి తెలంగాణ రాష్ట్రం నుంచి మాజీ ఎన్.డీ. ఎమ్.ఏ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి హాజరయ్యారు. క్లైమెట్ చేంజింగ్-స్థానికంగా పటిష్టంగా తీసుకోవాల్సిన చర్యల ఏజెండాగా సాగిన ఈ సమావేశంలో పాల్గొన్న మర్రి శశిధర్ రెడ్డి ఢిల్లీ నుంచి ఫోన్ లో మాట్లాడుతూ తాను ఎన్.డీ.ఎమ్.ఏ. ఉపాధ్యక్షుడి హెూదాలో 2013లో




అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అద్యక్షతన జరిగిన మొదటి సమావేశంలో పాల్గొన్నానని గుర్తు చేశారు. కాగా శుక్రవారం జరిగిన సమావేశానికి ఎన్.పీ.డీ.ఆర్.ఆర్ చైర్ పర్సన్, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అద్యక్షత వహించగా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరయ్యారని తెలిపారు. ఉత్తరాఖండ్ కు చెందిన రాజ్యసభ సభ్యులు బంసల్ తో పాటు ఆయా రాష్ట్రాల నుంచి డేలిగేట్స్ పాల్గొన్నారని మర్రి శశిధర్ రెడ్డి తెలిపారు.

## గల్లీలో మహిళలకు భరోసా లేదు కానీ ఢిల్లీలో కేంద్రంపై నిరసన ? హాస్యాస్పదం

**మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి.**

**జగిత్యాల మార్చి 10 (ప్రజామంటలు):** మహిళల రిజర్వేషన్ కోసం ఢిల్లీలో దీక్షలు చేపట్టడం కాదని తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని అలాగే సొంత పార్టీలో కూడా మహిళలకు జరుగుతున్న అవమానాలను చూసి ఎమ్మెల్యేల నివాసల ఎదుట దీక్షలు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలో మహిళలపై ఎన్నో అత్యాచారాలు జరుగుతున్నాయని మహిళలకు బలమైన



రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్ కుమార్, రూరల్ మండల అధ్యక్షులు నలువల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ, పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు ముద్దం రాము, రూరల్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు కర్నె నరసింహారెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి భూమి రమణ,భాజాపా జిల్లా కార్యాలయ కార్యదర్శి నలువాల అశోక్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, పట్టణ ఉపాధ్యక్షుడు పవన్ సింగ్, మహిళా మోర్చా నాయకురాలు మమత, పుష్ప కళావతి, భాజపా కిసాన్ మోర్చా నాయకులు తిరుపతి, ముద్దం గంగారెడ్డి, జాజల రాజు, దొగ్గిలి విజయ్, భాజపా నాయకులు నక్క జీవన్, సుద్దాల విజయ్, గట్ల శ్రీనివాస్, సిరికొండ శేఖర్, సరిగల రాజలింగం, మొండన్న, పురెళ్ళి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బహ్రెయిన్‌లో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కు ఘన సన్మానం.

**జగిత్యాల మార్చి 10 (ప్రజామంటలు):** తెలుగు కళా సమితి లో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొని బహ్రెయిన్ లోని జగిత్యాల జిల్లా కి చెందిన ఎన్నారై మిత్రులని కలిసి వారి పరిస్థితుల గురించి మాట్లాడి, నియోజకవర్గ పరిధిలో వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చి, ఎన్నారై సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి




తీసుకెళ్తానని, అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలను వివరించిన జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్. అనంతరం తెలుగు కళా సమితి, బిఆర్ఎస్ ఎన్నారై, భారత జాగృతి శాఖ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ భారత్ జాగృతి ప్రెసిడెంట్ చెలం శెట్టి హరిప్రసాద్, తెలుగు కళ సమితి అధ్యక్షుడు హరి బాబు, ఎన్నారై మరియు బిఆర్ ఎస్ సెల్ అధ్యక్షుడు రాధారపు సతీష్ కుమార్, మురళి, హరిప్రసాద్, ఫణి భూషణ్ రెడ్డి, హనుమంతరావు, వంశీ, విజేందర్ రెడ్డి, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కొరటాల సినిమా 18న ముహూర్తం ఫిక్స్

నందమూరి అభిమానులతో పాటు సినీ ప్రేక్షకులు కూడా ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్న చిత్రం ఎన్‌టిఆర్ 30'. 'ఆర్‌ఆర్‌ఆర్' వంటి హిట్ తర్వాత ఈ సినిమా తెరకెక్కనుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి. పైగా తారక్‌కు జనతా గ్యారేజ్ వంటి బ్లాక్‌బస్టర్ ఇచ్చిన, కొరటాల శివ దర్శకత్వం వహించనుడటంతో ప్రేక్షకులు ఎగ్జైట్‌మెంట్‌తో ఉన్నారు. ఇప్పటికే రిలీజైన డైలాగ్ టీజర్ సినిమాపై ఎక్కడలేని బజ్ తెచ్చిపెట్టింది. ఇక ఇటీవలే రిలీజైన జాన్వీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు ప్రేక్షకుల నుంచి పాజిటీవ్ రెస్పాన్స్ వచ్చింది. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఈ సినిమా ముహూర్తపు కార్యక్రమాలు మార్చి 18న గ్రాండ్‌గా జరుగనున్నట్లు తెలుస్తుంది. టాలీవుడ్‌కు సంబంధించిన పలువురు స్టార్‌లు ఈ వేడుకకు రానున్నట్లు టాక్. ఇక మార్చి 30 నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఎన్టీఆర్ ఆస్కార్ వేడుకల నేపథ్యంలో అమెరికాలో ఉన్నాడు. పలు హాలీవుడ్ మీడియా సంస్థలకు వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ ఆర్‌ఆర్‌ఆర్ గురించి, నాటు నాటు పాట గురించి పలు ఆసక్తికర విషయాలను వెల్లడిస్తున్నారు. ఇక ఎన్టీఆర్30 ప్రాజెక్ట్ విషయానికొస్తే.. కొరటాల ఈ సినిమాను సముద్ర నేపథ్యంలో తెరకెక్కిస్తున్నాడు. ఆచార్య వంటి కోలుకోలేని దెబ్బతిన్న కొరటాల.. ఈ సినిమాతో హిట్ సాధించాలన్న పట్టుదలతో ఉన్నాడట. ఇక ఈ సినిమాకు దేవర అనే టైటిల్‌ను రిజిస్టర్ చేయించునట్లు వినికిడి. ఈ సినిమాను యువసుధ ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ ఈ సినిమాలో ప్రతినాయకుడి పాత్ర పోషించినున్నట్లు టాక్.







అల్లు అర్జున్ ఇప్పుడు వార్తల్లో వున్న నటుడు.

ఎందుకంటే ఎక్కువ పారితోషికం తీసుకుంటున్న నటుడుగా వార్తల్లో వున్నాడు. కొందరు ఇది అతని పీఆర్ టీం చేస్తున్న హంగామా అని, మరికొంతమంది ఇది నిజమే అని పలు రకాలుగా పామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. ఏది ఏమైనా అల్లు అర్జున్ కి 'పుష్ప' సినిమాతో విపరీతమయిన క్రేజ్ వచ్చింది, ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఫిదా అవుతున్నారు. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప 2' సినిమా షూటింగ్ లో బిజీ గా వున్నాడు. తెలుగు కథని ప్రపంచ వ్యాప్తంగా చూపించే ఘనత సుకుమార్ వలెనే సాధ్యపడింది. 'పుష్ప 2' సినిమా వచ్చే సంవత్సరం సంక్రాంతికి విడుదల కావచ్చు అని అంటున్నారు. ఈ సినిమాకి ఎంత క్రేజ్ వుంది అంటే, ఈ సినిమాకి జీ వాళ్ళు ఇచ్చిన ఆఫర్ వింటే షాక్ అవుతారు. వాళ్ళు ఈ సినిమాకి అన్ని హక్కులు కలిపి రూపాయలు 900 కోట్లు ఇస్తామని చెప్పినట్లు వినికిడి. పరిశ్రమలో ఇప్పుడు ఇదే పెద్ద టాక్ గా నడుస్తోంది. అయితే ఈ చిత్ర నిర్మాతలు 1050 కోట్లు అడుగుతున్నారని, పరిశ్రమలో ఒకరు చెప్పారు. అసలు ఒక సినిమాకి ఇంకా షూటింగ్ అవుతుండగా ఇంత పెద్ద ఆఫర్ రావటం ఇదే మొదటి సారి అని కూడా అంటున్నారు. ఒకవేళ ఇదే నిజమైతే చరిత్ర సృష్టించినట్టే అని పరిశ్రమలో అంటున్నారు. అతనికి అంత క్రేజ్ లేకపోతే, అతని సినిమాకి ఇన్ని వందల కోట్లు ఆఫర్ ఎలా ఇస్తారు అని చర్చ కూడా పరిశ్రమలో నడుస్తోంది. ఈ ఆఫర్ లో అన్ని భాషల ఓ.టి.టి, శాటిలైట్ హక్కులు ఉన్నాయని అంటున్నారు. మరి థియేట్రికల్ హక్కులు ఇందులో ఉన్నాయో లేదో తేలేద్దు కానీ, అవి వున్నా కూడా ఇంత అమౌంట్ అంటే, అసలు ఈ 'పుష్ప 2' అనే సినిమాకి ఎంత క్రేజ్ వుందో అర్థం అవుతోంది. అల్లు అర్జున్ ఈ సినిమాలో అత్యద్భుత నటన కనపరిచాడు. ఈ సినిమా చాలా దేశాల్లో ఆడింది, అలాగే ఈ సినిమాలో అల్లు అర్జున్ చేసిన 'తగ్గేదే లే' అన్న మేనరిజమ్ ప్రపంచవ్యాప్తంగా పాకింది.

# పుష్ప-2కి ఓటిటి డిమాండ్

**900 కోట్ల ఆఫర్ అంటూ ప్రచారం**



# ఆస్కార్స్-2023లో లిరిసిస్ట్ చంద్రబోస్ కి అరుదైన గౌరవం

ఆస్కార్ అవార్డ్స్ రేసులో జోరు చూస్తుంటే కచ్చితంగా అవార్డు మనదే అన్న నమ్మకం అందరిలోను కలుగుతోంది. ఆస్కార్ పురస్కారాలకు ముందే ఈ చిత్రం నుంచి నాటు నాటు – పాట గోల్డెన్ గ్లోబ్ దక్కించుకోవడంతో ఒక్కసారిగా ఉత్కంఠ మొదలైంది. ఈ పాటకు సంగీత దర్శకుడు ఎవరు? గీత రచయిత ఎవరు? పాడిన గాయకుడు ఎవరు? కొరియోగ్రాఫర్ ఎవరు? అంటూ విస్తృతంగా చర్చ సాగింది. గూగుల్ లో నాటు నాటు..%--% వెనక ఉన్న ప్రతిభావంతులు ఎవరు? అంటూ ఆరాలు ట్రెండింగ్ అయ్యాయి. ఇప్పుడు ఆస్కార్ అందుకోవడానికి సమయమాసన్నమైంది. మార్చి 13 దివ్యమైన ముహూర్తం. భారతదేశానికి ఆస్కార్ తెచ్చేందుకు ఆర్.ఆర్.ఆర్ బృందం ఎంతో ఉత్కంఠగా వేచి చూస్తోంది. దీనికోసం అమెరికా-లాస్ ఏంజిల్స్ లో చిత్రబృందం వేచి చూస్తోంది. నిజానికి గోల్డెన్ గ్లోబ్స్ ప్రచారం కోసం చాలా ముందే ఆర్.ఆర్.ఆర్ బృందం నుంచి కొందరు అమెరికాలో పర్యటించారు. అప్పట్లో చరణ్ – ఎన్టీఆర్ సహా రాజమౌళి– కీరవాణి వారి కుటుంబీకులు ఈ వేడుకలకు హాజరయ్యారు. గోల్డెన్ గ్లోబ్స్ కోసం పలు మీడియా చానెళ్లకు ఇంటర్వ్యూలు ఇచ్చారు. అలాగే హాలీవుడ్ ప్రముఖులను కలుసుకున్న ఆనందం అందరిలో కనిపించింది. ఆ తర్వాత కాలక్రమంలో క్రిటిక్స్ ఛాయిస్ అవార్డులు.. హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్ అవార్డులను ప్రకటించారు. ఈ వేడుకల్లో రామ్ చరణ్ – రాజమౌళి– కీరవాణి తదితరులు హైలైట్ అయ్యారు. కానీ నాటు నాటు వెనక కలం యోధుడైన చంద్రబోస్ అప్పటికి అమెరికాకు చేరుకోలేకపోయారు. అందువల్ల క్రిటిక్స్ ఛాయిస్ అవార్డును.. హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్ అవార్డును ముద్దాడే అరుదైన అవకాశాన్ని ఆయన ఆ క్షణం మిస్సయ్యారు. కానీ బోస్ ఇటీవల ఆస్కార్ ఉత్సవం సందర్భంగా అమెరికా వెళ్లడంతో అక్కడ ఆయన హాలీవుడ్ మీడియాలకు ఇంటర్వ్యూలు ఇస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారారు. ఇప్పటివరకూ తాను లేకపోయినా హీరోలు దర్శకుడు సంగీత దర్శకుడు ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఇప్పుడు చంద్రబోస్ సైతం ప్రముఖ హాలీవుడ్ చానెళ్ల లైవ్ లలో హైలైట్ అవుతున్నారు. వరుస ఇంటర్వ్యూల్లో నాటు నాటు వెనక దాగి ఉన్న హార్డ్ వర్క్ గురించి కృషి గురించి చెబుతుంటే అంతా అబ్బురపడుతున్నారు. ఒక సీనియర్ రచయితగా ఆయనకు ఇది అరుదైన గౌరవం.తాజాగా క్రిటిక్స్ ఛాయిస్ అండ్ హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్ అవార్డ్స్ ప్రతిమలను తాను కూడా అందుకుని



ముద్దాడుకున్న ఆనందాన్ని చంద్రబోస్ మీడియాతో షేర్ చేసుకున్నారు. ఇది చాలా ప్రత్యేకమైన క్షణం. ఎన్నటికీ మరువని ఆనంద క్షణం అనడంలో సందేహం లేదు. భారతదేశం తరపున ఒక సీనియర్ లిరిసిస్టుగా ఆయన ఆస్కార్ వేడుకల్లో ప్రాతినిధ్యం వహించడం తెలుగు వారిగా మనందరికీ గర్వకారణం.

# 22న వస్తోన్న దాస్‌కా ధమ్కీ

విశ్వక్ సేన్ హీరోగా నటిస్తూ డైరెక్ట్ చేస్తున్న పాన్ ఇండియా చిత్రం 'దాస్ కా ధమ్కీ'. నివేదా పేతురాజ్ హీరోయిన్. విశ్వక్ తండ్రి కరాటే రాజు నిర్మిస్తున్నారు. ఇప్పటికే టీజర్, సాంగ్స్‌తో ఇంప్రెస్ చేసిన టీమ్.. గురువారం సినిమా విడుదల తేదీని ప్రకటించింది. మార్చి 22న తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ భాషల్లో వరల్డ్‌వైడ్ థియేటర్స్‌లో రిలీజ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్‌లో విశ్వక్ పాత్రలోని రెండు షేడ్స్‌ని చూపించడం ఆసక్తికరంగా ఉంది. ఇందులో క్లాస్‌తో పాటు మాస్ అవతార్‌లో కనిపిస్తున్నాడు విశ్వక్ సేన్. ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌కు ప్రసన్న కుమార్ బెజవాడ డైలాగ్స్ రాయగా, లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నాడు. రావు రమేష్, హైపర్ ఆది, రోహిణి, పృథ్వీరాజ్ ఇతర ముఖ్యపాత్రల్లో కనిపించనున్నారు.



# ఎన్టీఆర్ తరువాత ప్రశాంత్ నీల్ టార్గెట్

కేజీఎఫ్ సిరీస్ తో పాన్ ఇండియా దర్శకుడుగా మారిపోయిన టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్. ప్రస్తుతం ప్రశాంత్ సలార్ మూవీ ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా ఈ సినిమా పవర్ ఫుల్ మాస్ కథాంశంతో సిద్ధమవుతుంది. ఈ మూవీపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ జగపతిబాబు పవర్ ఫుల్ విలన్స్ గా కనిపించబోతున్న సంగతి తెలిసిందే.ఇదిలా ఉంటే ఈ మూవీ షూటింగ్ చివరి దశకు వచ్చేసింది. మరో షెడ్యూల్ మాత్రమే మిగిలి ఉందని తెలుస్తుంది. ఇక సెప్టెంబర్ 28న ఈ సినిమాని రిలీజ్ చేయడానికి ప్లానింగ్ జరుగుతుంది. దీని తర్వాత జూనియర్ ఎన్టీఆర్ తో ప్రశాంత్ నీల్ సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. మైత్రి మూవీ మేకర్స్ లో ఆ సినిమా ఉండబోతుంది. ఎన్టీఆర్ 31వ సినిమాగా అది తెరకెక్కుతుంది. దాని తర్వాత ప్రశాంత్ నీల్ లైన్ లో రామ్ చరణ్ అల్లు అర్జున్ కూడా ఉన్నారు. అయితే అంతకంటే ముందుగా కేజీఎఫ్ చాప్టర్ 3 మూవీని ప్రశాంత్ స్టార్ట్ చేసే అవకాశం ఉందని తెలుస్తుంది. ఇప్పటికే ఈ సినిమాకి సంబంధించిన స్టోరీ లైన్ ఫైనల్ అయినట్లుగా నిర్మాత విజయ్ కిరంగదూర్ గతంలో క్లారిటీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో 2025లో కేజీఎఫ్ చాప్టర్ 3 ఉంటుందని కూడా తెలియజేశారు. దీంతో ఎన్టీఆర్ సినిమా కంప్లీట్ చేసిన తర్వాత ప్రశాంత్ నీల్ పూర్తిగా ఆ మూవీపై ఫోకస్ పెట్టే అవకాశం ఉన్నట్లుగా సౌత్ సర్కిల్లో వినిపిస్తుంది. మరి అంతవరకు రాకింగ్ స్టార్ యష్ మరో సినిమా చేస్తాడా లేదా అనేది ప్రస్తుతానికి సందేహం అని చెప్పాలి. వాటి తర్వాత ప్రశాంత్ నీల్ సృష్టించిన రాఖీభాయ్ సలార్ లో ప్రభాస్ ఎన్టీఆర్ 31లో తారక్ క్యారెక్టర్స్ ని కొనసాగిస్తూ భారీ మల్టీ స్టారర్ చేసే ఛాన్స్ కూడా ఉందనే మాట ఫిల్మ్ సర్కిల్ లో బలంగా వినిపిస్తుంది.



# గత నెల చిన్న సినిమాల సందడి

**మరికొన్ని విడుదలతో ఆసక్తి**

ఫిబ్రవరి ఈసారి ఇండస్ట్రీకి బాగానే గిట్టుబాటు అయింది. రైటర్ పద్మభూషణ్, సార్, వినరో భాగ్యము విష్ణుకథ వంటి సినిమాలు నిర్మాతలకు కాసుల వర్షాన్నే కురిపించాయి. మరీ అన్నీ బ్లాక్‌బస్టర్‌లు అనలేం కానీ, ఫర్వాలేదనిపించే హిట్లుగా నిలిచాయి. ఇక గతకొంత కాలంగా తెలుగులో మార్కెట్‌ను పెంచుకోవాల నుకున్న ధనుష్‌కు.. 'సార్'తో ఆ ముచ్చట తీరిపోయింది. ఓటీటీ హిట్ రుచి చూసిన సుహాస్ సైతం 'రైటర్'తో పది కోట్ల మార్కెట్ క్రియేట్ చేసుకున్నాడు. హ్యాట్రిక్ ఫ్లాప్‌లతో సతమతమవుతున్న కిరణ్‌కు 'వినరో భాగ్యము' కాస్త ఊరటనిచ్చింది. ఇక మార్చి తొలివారంలో ఎలాంటి అంచనాల్లేకుండా విడుదలైన 'బలగం'.. బాక్సాఫీస్ దగ్గర తిరుగలేని విజయాన్ని సాధించింది. రోజురోజుకు ఈ సినిమాకు ఆదరణ పెరుగుతూనే ఉంది. ఇక రెండో వారం కూడా సినీ ప్రేమికులను ఎంటర్‌టైన్ చేయడానికి అటు థియేటర్, ఇటు ఓటీటీలు ముస్తాబవుతున్నాయి. క్రేజ్ ఎలా ఉన్నా ఆది సాయికుమార్ మాత్రం వరుస సినిమాలతో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి సిద్ధంగా ఉంటాడు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన సీ.ఎస్.ఐ సనాతన్ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రివ్యూలు కూడా పాజిటీవ్ గానే వస్తున్నాయి. మరీ కమర్షియల్‌గా ఈ సినిమా ఆదికి బ్రేక్ ఇస్తుందో లేదో చూడాలి మరి. సంత్,అల్‌మస్ మోతివాలా, సూర్య, సౌమ్య మీనన్ జంటగా నటిస్తున్న ట్యాక్సీ మూవీ శుక్రవారం రిలీజైంది. యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాను హర్ష దర్శకత్వం వహించాడు. ఆసీఫ్‌ఖాన్, మౌర్యానీ జంటగా నటించిన ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆన్‌లైన్ ఫిలిం పైరసీ అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా తెరకెక్కింది. రామ్ రెడ్డి పన్నాలా ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. వీటితో పాటుగా 'వాడెవడు', 'జంతుప్రపంచం' సినిమాలు కూడా శుక్రవారం రిలీజైయ్యాయి. మొత్తంగా పెద్ద హీరోలు లేకపోవడంతో చిన్న హీరోల సినిమాలకు అవకాశం ఏర్పడింది.






# అభిరామ్ దగ్గుబాటి అహింస

## విడుదలకు అష్టకష్టాలు

రానా దగ్గుబాటి సోదరుడు అభిరామ్ దగ్గుబాటి టాలీవుడ్ లోకి అడుగుపెట్టబోతున్నాడు. 'అహింస' అతడు నటిస్తున్న తొలి సినిమా. చిత్రీకరణ పూర్తయి చాలా కాలమైంది. ఇంతకుముందు విడుదైన ఫస్ట్ లుక్ పోస్టర్ లో అభిరామ్ ఇంటెన్స్ లుక్ తో కనిపించాడు. అతడి ముఖం అంతా గాయాలతో రక్తసిక్తమై జ్యూట్ బ్యాగ్ తో కప్పి కనిపించింది. హింసకు ప్రతిరూపంగా ఈ పోస్టర్ ని రిలీజ్ చేయడం చూస్తుంటే అతడిని శత్రువులు నిర్దాక్షిణ్యంగా కొట్టారని అర్థం చేసుకోవచ్చు. తేజ దర్శకత్వం వహించిన ఈ చిత్రం యాక్షన్ డ్రామాగా రూపొందింది. తన తొలి చిత్రం కోసం పూర్తి మేకోవర్ తో అభిరామ్ సిద్ధమయ్యాడు. గత మూడేళ్లుగా తేజ ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్– ఇతర ప్రీ-ప్రొడక్షన్ వర్క్ చేసారని కూడా టాక్ వినిపించింది. విస్తృతమైన రీసెర్చ్ – ప్రీ-ప్రొడక్షన్ వర్క్ తర్వాత చిత్రీకరణ పూర్తి చేసి గత ఏడాది విడుదలకు సిద్ధం చేసారు. కానీ రకరకాల కారణాలతో వాయిదా పడింది. డెబ్యూ హీరో కావడంతో ఈ మూవీపై అంతగా పంపిణీ వర్గాల్లో బజ్ లేదని టాక్ వినిపించింది.కనీసం రానాతో అనుబంధం ఉన్న నెట్ ఫ్లిక్స్ కూడా కొనుగోలు కోస ముందుకు రాలేదని గుసగుసలు వినిపించాయి. ప్రస్తుతం వెంకటేష్ – రానా నటించిన 'రానా నాయుడు' అనే వెబ్ సిరీస్ ను రూపొందించినప్పటికీ నెట్ ఫ్లిక్స్ అభిరామ్ చిత్రాన్ని కొనుగోలు చేయలేదనే టాక్ వినిపిస్తోంది. దీంతో జెమిని టీవీ ఇప్పుడు శాటిలైట్ – క్షి విడుదల కోసం సినిమాను కొనుగోలు చేయనుందని.. జెమినీ టీవీ భాగస్వామి కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మించడంతో ప్రత్యామ్నాయ రిలీజ్ తేదీని ఫిక్స్ చేసారని గుసగుస వినిపిస్తోంది. అయితే పరిశ్రమ అగ్ర కుటుంబం నుంచి వస్తున్న ఒక డెబ్యూ హీరోకే ఇన్ని కష్టాలు ఉంటే ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా పరిశ్రమలో అడుగుపెట్టే ఔట్ సైడర్స్ కి ఎలాంటి సమస్యలు ఉంటాయో అంచనా వేయొచ్చు. దగ్గుబాటి అభిరామ్ నటించిన అహింస ఏప్రిల్ 7న విడుదల కానుంది. అయితే అదే రోజు రవితేజ 'రావణాసుర' .. కిరణ్ అబ్బవరం 'మీటర్' కూడా విడుదలవుతున్నాయి. ఒక అగ్ర హీరో.. ఒక అప్ కమ్ హీరోతో అభిరామ్ పోటీపడాల్సి ఉంది.పరిశ్రమ అగ్ర నిర్మాతలు బిజినెస్ మేన్ ల కుటుంబం నుంచి వస్తున్న అభిరామ్ ఆరంగేట్రం ఎలా ఉంటుందో విమర్శకుల నుంచి ఎలాంటి సమీక్షలు వస్తాయో...! రానాకు నేనే రాజు నేనే మంత్రి లాంటి హిట్ చిత్రాన్ని ఇచ్చిన తేజ ఇప్పుడు అభిరామ్ కి హిట్టివ్వగలడా? అన్నది ఆసక్తికరంగా మారింది.






PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com